ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 28.0
కనిష్ఠం 22.6
****
ANDHRAJYOTHY
నల్లగొండ
5
శుక్రవారం 25 జూలై 2025



ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	576.00 (271.6270)	1,21,400	6,283
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.10 (3.96)	1,427.12	428.62
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	154.493 (19.6650)	నిల్	4,00

చికెన్ ధరలు | లైవ్ : రూ.120 | డ్రెస్ : రూ.190 | స్కిన్‌లెస్ : రూ.210

సొసైటీ యూరియా పక్కదారి




- డీలర్ ద్వారా విక్రయం!
- తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఇన్‌వాయిస్ మార్పిడి
- ఇన్‌వాయిస్ ఎర్రర్‌గా పేర్కొని స్టాక్‌కు అనుకూలంగా నమోదు
- అక్రమమని తేలినా నామమాత్రపు చర్యలతో సరిపుచ్చిన అధికారులు
- స్టాప్‌సేల్ రాసి చేతులు దులుపుకున్న వైనంపై విమర్శలు

నల్లగొండ, జూలై 24 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): వరి నాట్ల సీజన్ మొదలవడంతో యూరియా బ్లాక్‌మార్కెట్ దందా జిల్లాలో ప్రారంభమైంది. సహకార సంఘాలకు కేటాయించే యూరియాను దొడ్డిదారిలో డీలర్ల ద్వారా విక్రయించి సొమ్ముచేసుకుంటున్న దందా కొనసాగుతోంది. అక్రమ తరలింపు, బ్లాక్‌మార్కెట్‌పై ఫిర్యాదులు వస్తే తనిఖీల్లో బయటపడకుండా ఆథరైజ్డ్ ఏజెన్సీల నుంచి నకిలీ బిల్లులు ఇస్తూ బ్లాక్‌మార్కెట్‌కు బాహాటంగా సహకరిస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. నకిరేకల్ మండలంలోని ఓ సహకార సంఘానికి చెందిన యూరియాను సమీపంలోని శాలిగౌరారం మండలం పెర్కకొండారంలోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో అక్రమంగా విక్రయిస్తున్నారనే సమాచారంతో అధికారులు తనిఖీలు నిర్వహించారు. అక్కడ నకిలీ బిల్లులు, యూరియా బ్లాక్ మార్కెట్ వ్యవహారం బట్టబయలైంది. వ్యవసాయాధికారుల తనిఖీల్లో స్పష్టంగా తప్పులు కనిపించినా కేవలం స్టాప్ సేల్ రాసి చేతులు దులుపుకోవడం విమర్శలకు తావిస్తోంది.

● పక్కదారి పట్టించిన తీరిదీ

శాలిగౌరారం మండలం పెర్కకొండారంలోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో నకిరేకల్ మండలంలోని ఓ సహకార సంఘానికి కేటాయించిన యూరియాను విక్రయిస్తున్నారు. ఈ సమాచారం అందగానే నకిరేకల్ ఏడీఏ, రెండు మండలాల వ్యవసాయాధికారులు, సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి మంగళవారం సదరు దుకాణాన్ని తనిఖీ చేశారు. తనిఖీల సమయంలో దుకాణంలో ఎలాంటి రికార్డుల్లో లేని 80 బస్తాలకుపైగా యూరియాను అధికారులు గుర్తించారు. ఈ రకం యూరియా నకిరేకల్ మండలంలోని సొసైటీకి కేటాయించినట్టు సదరు ఏవో గుర్తించారు. ఈ యూరియా ఎక్కడిదని, వివరాలివ్వాలని కోరగా, సదరు దుకాణ నిర్వాహకుడు తాను రైతునని, 30 ఎకరాల వ్యవసాయం ఉందని, తన సొంత వ్యవసాయానికి ఈ యూరియా తెచ్చుకున్నానని బుకాయించాడు. రైతుకు సంబంధించిన యూరియా రైతు ఇంట్లో ఉండాలే తప్ప, ఫర్టిలైజర్ దుకాణంలో ఉండడడం చట్టవిరుద్ధమని అధికారులు పేర్కొన్నారు. అదే సమయంలో దుకాణంలోని స్టాకు వివరాలేవీ పీవోఎస్ (పాయింట్ ఆఫ్ సేల్) మిషన్‌లో కూడా నమోదు కాలేదని, అంతేకాకుండా స్టాక్ రిజిస్టర్లు, సేల్ బుక్స్ ఏవీ సక్రమంగా లేని విషయాన్ని అధికారులు గుర్తించారు. తనిఖీల్లో పట్టుబడ్డ 80 బస్తాల యూరియాను ఆథరైజ్డ్ డీలర్ నుంచే కొనుగోలు చేసినట్లు చూపించే క్రమంలో సదరు డీలర్ మిర్యాలగూడకు చెందిన ఓ ప్రముఖ ఏజెన్సీకి చెందిన మరో బిల్లును అప్పటికప్పుడు సృష్టించి అధికారులకు చూపించడం ద్వారా మరో తప్పు చేశాడు. ఒకే తేదీన, ఒకే సమయాన, ఒకే నెంబర్ ఉన్న లారీ ద్వారా, ఒకే బిల్లు ద్వారా వచ్చిన యూరియాను, ఒక బిల్లులో ఒక

మిగతా 8వ పేజీలో...



నిండు కుండను తలపిస్తున్న మూసీ జలాశయం

నిండు కుండలా మూసీ

● నేడు గేట్ల ఎత్తివేత ● డిండి రిజర్వాయర్‌కు స్వల్పంగా వరద ● సాగర్ ఆయకట్టులో నాట్లు షురూ

నల్లగొండ కలెక్టరేట్, కేతేపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మూసీ ప్రాజెక్టు నిండు కుండలా మారింది. పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువలో ఉంది. 645అడుగుల(4.46టీఎంసీ) పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం ఉన్న ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 643.50అడుగులు(4టీఎంసీ)గా ఉంది. ఇన్‌ఫ్లో 1,427క్యూసెక్కులుగా ఉండగా, శుక్రవారం ఉదయం ప్రాజెక్టు రెండు క్రస్ట్ గేట్లనుఎత్తి 1,260క్యూసెక్కుల నీటిని దిగువ విడుదల చేయనున్నట్టు ప్రాజెక్ట్ అధికారులు గురువారం ప్రకటించారు. 7

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మూసీ నదికి ఎగువనుంచి భారీగా వరద వస్తున్నందున శుక్రవారం ఉదయం 8గంటలకు ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదలచేస్తాం. మూసీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మూసీ ప్రాజెక్టుకు ప్రస్తుతం 1,427 క్యూసెక్కుల వరద వస్తోంది. రిజర్వాయర్ నీటిమట్టం 643 అడుగులకు పైగా చేరింది. దీంతో వచ్చిన వరదను వచ్చినట్టు దిగువకు విడుదల చేయాలని నిర్ణయించాం. ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు 1,260 క్యూసెక్కుల మేర నీటిని విడుదల చేస్తాం. ప్రాజెక్టు దిగువన మూసీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. నదివైపు ఎవ్వరూ వెళ్లకూడదు.

● ఇలా త్రిపాఠి, కలెక్టర్



జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అత్యవసరమైతేనే బయటికి రావాలి. వర్షంలో వాహనాలు జారిపడే ప్రమాదం ఉన్నందున పరిమిత వేగంతో నడపాలి. వర్షం సమయంలో చెట్లు, శిథిల భవనాల కింద ఉండవద్దు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఉధృతంగా ప్రవహించే వాగులు, కాల్వలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్లవద్దు. నది, వాగుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దు. వృద్ధులను ఒంటరిగా బయటికి పంపవద్దు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి సమాచారం ఇవ్వాలి.

● శరత్‌చంద్ర పవార్, ఎస్పీ

సమస్యల కొండ తరిగేదెలా?



- అర్ధరాత్రి వరకు కార్యాలయాల్లో పనిచేసినా కొలిక్కిరాని సమస్యలు
- గడువు సమీపిస్తున్న కొద్దీ అధికారుల గుండెల్లో గుబులు
- మరోవైపు పైఅధికారుల సమీక్షలు, కాన్ఫరెన్స్‌లతో సతమతం
- 'భూభారతి' గడువు పెంచాలంటున్న క్షేత్రస్థాయి అధికారులు

6

ధరణి ద్వారా ఏర్పడ్డ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం అమలులో భాగంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి సమస్యలపై దరఖాస్తులు తీసుకున్నారు. వచ్చిన దరఖాస్తులను 30 రోజుల్లో పరిష్కరించాలని ప్రభుత్వం నూతన చట్టంలో నిబంధన విధించింది. ఇది క్షేత్రస్థాయి అధికారులకు, సిబ్బందికి కత్తిమీద సాములా మారింది. ఉదయం 8 నుంచి రాత్రి 10గంటల వరకు తహసీల్దార్లు, ఆర్ఐలు, ఆపరేటర్‌లు ఫైళ్లతో కుస్తీ పడుతున్నా సమస్యలగుట్ట తరగడం లేదని వారు వాపోతున్నారు. మరో వైపు సమీక్షా సమావేశాలు, టెలీకాన్ఫరెన్స్‌లు, ముంచుకొస్తున్న గడువుతో అధికారులు సతమతమవుతున్నారు.

● ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ

భూనిర్వాసితులు సహకరించాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస్

చింతపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ప్రాజెక్టు నిర్మాణాల్లో భూములు కోల్పోయిన వారందరూ పనులకు సహకరించాలని అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని వర్కాల, పోలేపల్లిరాంనగర్ గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భూ సమస్యల పరిస్కారం కోసం భూభారతి పోర్టల్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. గ్రామాల్లోని రైతులు భూ సమస్యల కోసం తహసీల్దార్ కార్యాయాల్లో వివరాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు పరిహారం అందించేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ద్వారా రైతులకు పరిహారం అందించేందుకు కార్యాచరణ తయారు చేశామన్నారు. నిర్వాసితులు అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. ఆయన వెంట ఆర్డీవో రమణారెడ్డి, తహసీల్దార్ రమాకాంత్‌శర్మ, ఆర్ఐ సునిత, తదితరులు ఉన్నారు.

గ్రంథాలయ పీరియడ్‌ను కేటాయించాలి



స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో భిక్షపతి

డీఈవో భిక్షపతి

చిట్యాల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు తప్పక గ్రంథాలయ పీరియడ్‌ను కేటాయించాలని డీఈవో బొల్లారం భిక్షపతి ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం చిట్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రంథాలయ పీరియడ్‌లో విద్యార్థులు అక్షర, ధ్వనిని గుర్తించడంతోపాటు ధారాళంగా చదవగలిగే సామర్థ్యాలను పెంచాలన్నారు. నాస్-2024 సర్వే ప్రకారం మూడో తరగతి చదివే విద్యార్థులకు కనీస సామర్థ్యాలు తక్కువ స్థాయిలో ఉన్నాయని, రాష్ట్రంలో నల్లగొండ జిల్లా ఆరో స్థానంలో ఉందన్నారు. ఈ విద్యాసంవత్సరంలోనైనా ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించి విద్యార్థులు ధారాళంగా చదవగలిగే సామర్థ్యాలను పెంచాలన్నారు. ఎఫ్ఎల్ఎన్ రాష్ట్ర పరిశీలకుడు శ్రీధరాచార్యులు మాట్లాడుతూ, ఉపాధ్యాయులంతా తప్పనిసరిగా పాఠ్యపుస్తకం, పీరియడ్ ప్లాన్, వర్క్ బుక్‌ను అనుసంధానం చేసుకుని బోధనాభ్యాసన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రంథాలయ పీరియడ్‌పై ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించారు. వారి వెంట ఎంఈవో సైదానాయక్, ప్రధానోపాధ్యాయురాలు మాధవి, వెంకట్‌రెడ్డి, ఆర్పీలు అశోక్‌రెడ్డి, అంజయ్య, తదితరులు ఉన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



శాలిగౌరారం కేజీబీవీలో విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

శాలిగౌరారం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. గురువారం శాలిగౌరారం మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఆమె తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేసి ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలు నిర్వహించాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండల కేంద్రంలోని ఓ ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేసి గోదాంలో ఉన్న స్టాక్‌ను, విక్రయాలను రిజిష్టర్లను, బిల్లులను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇళ్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, వనమహోత్సవం తదితర కార్యక్రమాలను సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా 70శాతంలోపు గ్రౌండింగ్ ఉన్న చోట వేగవంతం చేసి మూడు రోజుల్లో పురోగతి సాధించాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో విద్యుత్ మరమ్మతు పనులకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసి తరగతి గదులను పరిశీలించారు. మరుగుదొడ్ల మరమ్మతులకు అంచనాలు పంపించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. ఆమె వెంట ఆర్డీవో అశోక్‌రెడ్డి, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, జేడీఏ శ్రవణ్‌కుమార్, తహసీల్దార్ జహీరుద్దీన్, ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఏవో సౌమ్యశృతి, కేజీబీవీ ఎస్‌వో నాగమణి ఉన్నారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

జేడీఏ శ్రవణ్‌కుమార్



స్టాక్ రిజిష్టర్లను పరిశీలిస్తున్న జేడీఏ శ్రవణ్‌కుమార్

కట్టంగూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జేడీఏ పి.శ్రవణ్‌కుమార్ హెచ్చరించారు. గురువారం కట్టంగూరులోని ఎరువుల దుకాణాన్ని ఆయన తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్, బిల్ పుస్తకాలను పరిశీలించారు. యూరియా నిల్వ, పీవోఎస్ మిషన్ ఆన్‌లైన్ వివరాలను పరిశీలించారు. ఎరువుల విక్రయాలను పీవోఎస్ ద్వారా చేపట్టాలని, ఎమ్మార్పీకి మించి అధిక ధరకు విక్రయించవద్దన్నారు. దుకాణంలో స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఏవో గిరిప్రసాద్ ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



పీహెచ్‌సీలో స్టాక్ రిజిష్టర్‌ను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో శ్రీనివాస్

డీఎంహెచ్‌వో శ్రీనివాస్

చిట్యాలరూరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఆస్పత్రిలో మందుల గది, ల్యాబ్‌ను, ఓపీ, ప్రసూతి విభాగాన్ని పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనారోగ్య సమస్యలతో వచ్చే రోగులతో మర్యాదగా మెలగాలన్నారు. ఆస్పత్రిలో కాన్పుల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకునేలా పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నీరు నిల్వ ఉంటే దోమలు చేరే అవకాశాలు ఉంటాయన్నారు. ఆయన వెంట వైద్యాధికారి డాక్టర్ ఉబ్బు నర్సింహ, సిబ్బంది ఉన్నారు.

ఆగస్టు 15 నాటికి మొక్కలు నాటాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్

ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్

నల్లగొండ (కలెక్టరేట్), జూలై 24 (ఆంధ్రజ్యోతి): వనమహోత్సవంలో భాగంగా ఆగస్టు 15 నాటికి ప్రభుత్వ శాఖలకు నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. వనమహోత్సవంలో భాగంగా గుంతలు తవ్వి మొక్కలు నాటడాన్ని ఆగస్టు 15 లోపు పూర్తిచేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరం చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ల సహకారంతో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. సమావేశంలో హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, డీఆర్డీవో శేఖర్‌రెడ్డి, డీపీవో వెంకయ్య, జడ్పీ డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

పశుపోషకులకు అవగాహన కల్పించాలి

జిల్లా పశువైద్యాధికారి రమేష్




రికార్డులను తనిఖీచేస్తున్న పశువైద్యాధికారి రమేష్

మాడ్గులపల్లి, జూలై 24(ఆంధ్రజ్యోతి): పశువులకు సోకే వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా పశువైద్యాధికారి రమేష్ అన్నారు. గురువారం మండలంలోని పాములపాడు, మాడ్గులపల్లి పశువైద్యశాలలను ఆయన తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, ఆస్పత్రికి వచ్చే రైతులతో మర్యాదగా ప్రవర్తించి మందులు పంపిణీ చేయాలని సూచించారు. ప్రభుత్వం నుంచి వచ్చే మందులను ఇప్పటివరకు ఎంత మంది పశుపోషకులకు పంపిణీ చేశారనే విషయాన్ని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సీజన్‌లో పశువులకు ఎక్కువగా వ్యాధులు సోకే అవకాశం ఉందని, పశుపోషకులు వైద్యుల సలహాలు పాటించాలన్నారు. ఆయన వెంట పశువైద్యులు వినయ్‌కుమార్, విక్రమ్, శ్రీలత, నవీన్, మహబూబ్‌అలీ, జయమ్మ, తదితరులు ఉన్నారు.

సమస్యల కొండ తరిగేదెలా?

- అర్ధరాత్రి వరకు కార్యాలయాల్లో పనిచేసినా కొలిక్కిరాని రెవెన్యూ సమస్యలు
- గడువు సమీపిస్తున్న కొద్దీ అధికారులపై పెరుగుతున్న ఒత్తిడి



(ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ)

ధరణిలో సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూభారతి ఆర్వోఆర్ చట్టం 2025 రెవెన్యూ అధికారులకు మెడపై కత్తిలా వేలాడుతోంది. రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులు ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటల వరకు తహసీల్దార్లు, ఆర్‌ఐలు, ఆపరేటర్లు ఫైళ్లతో కుస్తీ పట్టినప్పటికీ సమస్యల గుట్ట తరగడం లేదని వాపోతున్నారు. ఓ వైపు పని ఒత్తిడి మరోవైపు రోజూరాత్రి సమయాల్లో కాన్ఫరెన్స్‌లు, ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తుడడంతో ఇంటికి చేరే సరికి అర్ధరాత్రి 12 దాటుతోందని లోలోపలే కుమిలిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టు 14 వరకు రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం గడువు విధించగా దరఖాస్తుల క్లియరెన్స్ పనులు ప్రారంభించి నెలరోజులు దాటినప్పటికీ సుమారు 500 దరఖాస్తులు మాత్రమే పూర్తిగా పరిష్కరించారు. మరో 30 వేలవరకు దరఖాస్తులు కొంతమేర పరిష్కారమైనట్లు తెలుస్తోంది. సెలవురోజుల్లో సైతం రెవెన్యూ అధికారులతో పనులు చేయిస్తున్నప్పటికీ ఆగస్టు 14 నాటికి మరో 20 రోజులు మాత్రమే సమయం ఉండటంతో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం 90 శాతం పనులు పూర్తయ్యేనా అనే అనుమానాలు తలెత్తున్నాయి.

రెవెన్యూ సదస్సుల ద్వారా దరఖాస్తుల స్వీకరణ

గత నెల జూన్ 3-18 వ తేదీ వరకు 33 మండలాల్లోని గ్రామాల్లో మొత్తం 564 రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల వద్ద నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. గ్రామ సదస్సుల్లో ఇవ్వని వారి కోసం 20వ తేదీ వరకు కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించారు. 21 నుంచి సాదాబైనామాలు, ప్ర భుత్వ భూముల సమస్యలను పక్కకు పెట్టి మిగతా వాటికి 29 వరకు నోటీసులు జారీ చేశారు. పేరు, తండ్రిపేరు, లాంటి మొదటి పేజి కరక్షన్ చిన్న సమస్యలను వెంటవెంటనే క్లియర్ చేసినప్పటికి క్షేత్రస్థాయి పరిశీలన చేసి క్లియర్ చేయాల్సిన, రికార్డుల్లో భూమి ఎక్కువగా ఉండి అనుభవంలో తక్కువగా ఉండటం లాంటి క్లిష్టమైన సమస్యలకు పరిష్కారం లభించక తల పట్టుకుంటున్నామని ఆవేదన చెందుతున్నారు.

పనిభారంతో మానసిక ఒత్తిడి

పేరు, తండ్రిపేరు, లాంటి మొదటిపేజి కరక్షన్లు, ఆర్డీఓ లాగిన్‌లో తీర్చగలిగే సమస్యలు చాలా వరకు ఇప్పటికే క్లియర్ చేసినట్లు తెలుస్తోంది. క్లిష్టమైన సమస్యలు లాంటివి ఉదాహరణకు మొదటి వ్యక్తికి రెండు ఎకరాలు భూమి ఉంటే అతడి పాస్‌పుస్తకంపై ఎకరా 20 గుంటలే నమోదుకాగా ఎటువంటి లావాదేవీలు లేకుండానే రెండోవ్యక్తికి 20 గుంటలు అదనంగా ఎక్కింది. పహణీ లేకుండా రెండో వ్యక్తికి భూమి ఎలా వచ్చిందని నోటీసు ఇచ్చి సమాధానం పొందిన పిదపనే అతడి పేరున ఉన్న 20 గుంటలు తొలగించి మొదటి వ్యక్తి పేరున ఎక్కించాల్సి ఉంది. ఇలాంటి కేసుల్లో తొందరపడి చేస్తే కొత్త సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అధికారులు తల పట్టుకుంటున్నారు. వానాకాలం సీజన్ ప్రారంభమైనందున సర్వేయర్లతో కలిసి రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిన సమయంలో బురద మడుల నుంచి, వర్షం కురుస్తున్న సమయంలో వెళ్లలేక అధికారులు అవస్థలు పడుతున్నారు. మరోవైపు గంటల తరబడి వీడియో కాన్ఫరెన్స్‌లు, అర్ధరాత్రి వరకు ఫిజికల్ మీటింగ్‌లతో సతమతమవుతున్నారు. కనీసం 30శాతం సక్సెస్ రేట్ చూపాలని అధికారులు ఒత్తిడి చేస్తుండటంతో బోరుమంటున్నారు. సమావేశాల్లో రెవెన్యూ ఉన్నతాధికారుల సమక్షంలో తహసీల్దార్లు కంటతడి పెట్టుకుంటున్నట్లు సమాచారం. అధికారుల సంతకం అయిన ఫైళ్లను వెం టనే స్కాన్ చేసేందుకు ఆపరేటర్లను సైతం అర్ధ రాత్రివరకు కార్యాలయాల్లోనే ఉంచుతున్నట్లు పేర్కొంటున్నారు. దీంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నట్లు వాపోతున్నారు.

జిల్లా వారీగా దరఖాస్తులు..

నల్లగొండ జిల్లాలో మొత్తం 45,622 దరఖాస్తులు స్వీకరించగా 18 జూలై నాటికి జిల్లా వ్యాప్తంగా 393 దరఖాస్తులు క్లియర్‌కాగా 513 దరఖాస్తులను తిరస్కరించారు. సూర్యాపేట జిల్లాలో జూలై 24 నాటికి 47, 530 దరఖాస్తులు నమోదు కాగా 299 క్లియర్ కాగా 9 తిరస్కరించారు. 15,630 వరకు పార్షియల్‌గా పూర్తి చేసినట్లు, 15,935 వాటికి నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.

అధికారుల ఒత్తిడితో వేదనకు గురవుతున్నాం

- పేరు చెప్పని ఓ రెవెన్యూ అధికారి

30 శాతం సక్సెస్‌రేట్ చూపాలని ఉన్నతాధికారులు తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. దీంతో మానసిక వేదనకు గురవుతున్నాం. మహిళా అధికారులకు మరీ ఇబ్బందిగా ఉంది. పట్టాదారు భూమి వద్దకు వెళ్లేందుకు పంటలు వేసిన చేలలో బురదలోంచి నడవలేక అవస్థలు పడుతున్నాం. ఒత్తిడిలో తప్పులు దొర్లితే ఉద్యోగానికి ఎసరు వస్తుంది. బయటకు చెప్పుకోలేక, పని భారం తగ్గించుకోలేక నరకం చూస్తున్నాం. ఇటీవల సమీక్ష సమావేశంలో మహిళా తహసీల్దార్ కంటనీరు పెట్టింది. గడువు పెంచితే సమస్యలు క్లియర్ అయ్యే అవకాశం ఉంది

నల్లగొండ జిల్లాలో దరఖాస్తులు ఇలా..

అడవిదేవులపల్లి	1,448,
అనుముల	518,
దామరచర్ల	4,460
మాడ్గులపల్లి	1,689
మిర్యాలగూడ	3,678
నిడమనూరు	2,019
పెద్దవూర	977
తిరుమలగిరి(సాగర్)	853
త్రిపురారం	1,328
వేములపల్లి	1,452
చిట్యాల	1,189
కనగల్	1,284
కట్టంగూర్	1,733
కేతేపల్లి	1,138
నకిరేకల్	1,006
నల్లగొండ	2,759
నార్కట్‌పల్లి	1,464
శాలిగౌరారం	2,274
తిప్పర్తి	1,132
చందంపేట	1,615
చింతపల్లి	821
దేవరకొండ	556
గుడిపల్లి	485
గుండ్లపల్లి	1,975
గుర్రంపోడు	2,155
కొండమల్లేపల్లి	270
నేరేడుగొమ్ము	676
పీఏపల్లి	547
చండూరు	527
చౌటుప్పల్	265
మర్రిగూడ	1,279
మునుగోడు	1,20
నాంపల్లి	849

ఫోన్ ఎక్కువగా వాడుతున్నావని మందలింపు

- మనస్తాపంతో భార్య ఆత్మహత్య
- సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలో ఘటన



మౌనిక మృతదేహం

చింతలపాలెం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఫోన్ ఎక్కువగా వాడుతున్నావని మందలించటంతో మనస్తాపం చెందిన భార్య ఆత్మహత్య చేసుకుంది. బుధవారం సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలోని జువారి సిమెంట్ ఫ్యాక్టరీ కాలనీలో ఈ సంఘటన జరిగింది. చింతలపాలెం ఎస్‌ఐ సందీప్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా రాజులపేటకు చెందిన కాశిబోయిన శ్రీనాథ్ జువారి సిమెంట్ పరిశ్రమ పాఠశాలలో మ్యాథ్స్ ఉపాధ్యాయుడిగా 2019నుంచి పనిచేస్తున్నాడు. భార్య మౌనిక (30), కుమారుడు, కుమార్తెతో కలిసి పరిశ్రమలోని క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నారు. బుధవారం మధ్యాహ్నం ఇద్దరు పిల్లలతో కలిసి శ్రీనాథ్ భోజనానికి ఇంటికి వచ్చారు. ఆ సమయంలో మౌనిక తమను పట్టించుకోకుండా ఫోన్‌లో మాట్లాడటాన్ని శ్రీనాథ్ గమనించి, ఇటీవల ఎక్కువగా ఫోన్‌లో మాట్లాడుతున్నావని మందలించాడు. మధ్యాహ్న సమయంలో పిల్లలు ఇంటికి వచ్చి చూడగా, తల్లి మౌనిక సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని కనిపించింది. తండ్రికి సమాచారమిచ్చి ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతురాలి తండ్రి వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సందీప్‌రెడ్డి తెలిపారు.

పిల్లల భవిష్యత్తు.. టీచర్ల చేతుల్లోనే..

- ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ యోగితా రాణా



ఓపెన్ స్కూళ్ల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

ఖమ్మం కలెక్టరేట్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : 'పిల్లల భవిష్యత్‌ను ఉజ్వలంగా మార్చే బాధ్యత ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంది. తరగతి గదిలో ఉపాధ్యాయుడు, విద్యార్థి మధ్య అనుబంధం ఉండేలా బోధన జరగాలి' అని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ యోగితా రాణా అన్నారు. గురువారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆమె విద్యాశాఖ సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్, ఖమ్మం అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్ (మానుకోట) జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా యోగితా రాణా మాట్లాడుతూ రెండు రోజులుగా మోడల్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేశానని, సింగరేణి మండలం కారేపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పని తీరు కారణంగా పాఠశాల అద్భుతంగా ఉందన్నారు. అక్కడి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని నమ్మకం కలిగిందన్నారు. ఖమ్మం ఎన్నెస్పీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఈ ఏడాది 140మంది విద్యార్థులు అదనంగా చేరారని, తెలుగు టీచర్ క్లాస్ వింటే తనకుకూడా అలాంటి ఉపాధ్యాయురాలు కావాలనిపించిందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలతో ఇంటరాక్ట్ అవుతూ బోధించడం ద్వారా విద్యార్థుల్లో కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా కృషి చేయాలన్నారు. విద్యాశాఖ సంచాలకుడు డాక్టర్ ఈ. నవీన్ నికోలస్ మాట్లాడుతూ పీఎం శ్రీకి సంబంధించిన బడ్జెట్ విడుదలఅవుతుందని, విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు పీఎంశ్రీ పాఠశాలలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి అవసరమైన ప్రతిపాదనలు పంపాలన్నారు. కేజీబీవీల్లో ఖాళీలను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయాలని అధికారులకు సూచించారు. ఖమ్మం అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు డిమాండ్ ఉందని, వీటిలో సీట్లు రాని వారికి జూనియర్ కళాశాల, కేజీబీవీలలో అడ్మిషన్ తీసుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం ఓపెన్ స్కూల్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సమీక్షలో టీజీఆర్‌ఈఐఎస్ కార్యదర్శి రమణకుమార్, అడిషనల్ డైరెక్టర్ రాజీవ్, భద్రాద్రి ట్రెయినీ కలెక్టర్ సౌరభ్ శర్మ, ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి, జేడీఎస్ మదన్ మోహన్, సమగ్ర శిక్ష జేడీ వెంకటనర్సమ్మ, కేజీబీవీ రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ హెచ్.హరీష్, మోడల్ స్కూల్స్ రాష్ట్ర ఏఎంవో బీడీఆర్ఎస్ మంజరి, సీఎఫ్ఎఫ్. అసోసియేట్ డైరెక్టర్ జి.సురేష్, పి జామ్ కో ఫౌండర్ ప్రాంజలి పాఠక్, ఈడబ్ల్యూఐడీసీ షఫీమియా, ఖ మ్మం డీఈవో ఎస్.సత్యనారాయణ, ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి, మానుకోట జిల్లాల విద్యాశాఖ అధికారులు, ఎంఈవోలు, హెడ్మాస్టర్లు, అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారులు, డీఆర్డీవోలు, పాల్గొన్నారు.

'పేట' నగల దుకాణం చోరీ కేసులో పురోగతి

- పోలీసుల అదుపులో నిందితుడు?

సూర్యాపేటక్రైం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట పట్టణంలోని ఎంజీ రోడ్‌లో గల శ్రీసాయిసంతోషి నగల దుకాణంలో ఈ నెల 20న చోరీ జరిగిన కేసులో పోలీసులు కొంత మేర పురోగతి సాధించారు. చోరీ జరిగిన నాటి నుంచి ఆధారాలను సేకరిస్తూ చోరీకి పాల్పడింది నేపాల్, జార్ఖండ్‌కు చెందిన ఎ వారిగా గుర్తించారు. దీంతో వారిని పట్టుకునేందుకు మూడు పోలీస్ బృందాలు నేపాల్, జార్ఖండ్ సరిహద్దు ప్రాంతాలకు వెళ్లి నేరస్థుల కోసం గాలిస్తున్నాయి. మొత్తం ఐదుగురు చోరీకి పాల్పడ్డారని, అందులో ఇద్దరు నేపాల్ వారిగా గుర్తించారు. నేపాల్‌కు చెందిన వారితో ఖమ్మంలో నివసించే నేపాల్‌కు చెందిన ఓ వ్యక్తితో పరిచయం ఉండటంతో ఆ దిశగా విచారణ చేసి వివరాలు సేకరించారు. చోరీకి పాల్పడిన ఐదుగురు వ్యక్తుల్లో ఒకరు పారిపోకుండా సూర్యాపేటలోని ఓ లాడ్జీలో ఉన్నట్లు సమాచారం తెలుసుకున్న పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. విచారణలో ఇచ్చిన సమాచారం ఆధారంగా చోరీకి పాల్పడిన మిగిలిన వ్యక్తులను పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ముగ్గురికి జైలు, జరిమానా

సూర్యాపేటక్రైం, జూలై 24, (ఆంధ్రజ్యోతి): సూర్యాపేటలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 23న నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు ట్రాఫిక్ ఎస్‌ఐ సాయిరాం తెలిపారు. వారిని గురువారం సూ ర్యాపేట సెకండ్ క్లాస్ జ్యూడిషియల్ కోర్టులో హాజరుపర్చగా న్యాయవాది బీవీ రమణ ఒక్క రోజు జైలుశిక్షతో పాటు రూ.2 వేల జరిమానా, మిగిలిన ఇద్దరికి ఒక్కొక్కరికి రూ.1,500 చొప్పున జరిమానా విధించినట్లు చెప్పారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురి మృతి

ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్ : నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళ్తే..



మానస (ఫైల్)

భూదాన్‌పోచంపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రి-భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం వంకమామిడి గ్రామంలో బుధవారం సాయంత్రం బైక్‌ను టిప్పర్ ఢీకొట్టిన ఘటనలో యువతి మృతి చెందింది. సీఐ రాములు తెలిపిన వివరాల ప్రకారం.. వలిగొండ మండలం గోకారం గ్రామానికి చెందిన రాధారపు మానస(20)భూదాన్‌పోచంపల్లి మండలం జలాల్‌పూర్ గ్రామంలోని స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థలో బేసిక్ కంప్యూటర్ కోర్సు నేర్చుకుంటోంది. బుధవారం సాయంత్రం శిక్షణ అనంతరం ఆమె గ్రామానికి వెళ్ల డానికి పోచంపల్లి వరకు ఆటోలో వచ్చింది. అయితే పోచంపల్లిలో బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్న పెద్దనాన్న కుమారుడు బాలకృష్ణకు ఫోన్‌చేసి ఇద్దరు బైక్‌పై బయలు దేరారు. ఈక్రమంలో వంకమామిడి గ్రామశివారులోని శ్మశానవాటిక వద్ద అదే గ్రామానికి చెందిన చెక్క లింగస్వామి టిప్పర్ బైక్‌ను ఢీకొట్టడంతో మానసకు తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందింది. కాగా బాలకృష్ణ, బైక్‌పై నుంచి పడడంతో అతడి ఎడమ చేయి విరిగింది. నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు..



పార్వతి భిక్షపతి

తుర్కపల్లి : మండలంలోని వాసాలమర్రి కమాన్ వ ద్ద భువనగిరి- గజ్వేల్ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం... తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పార్వతి భిక్షపతి (35) సా యంత్రం తుర్కపల్లి నుంచి స్వగ్రామం వీరారెడ్డిపల్లికి బైక్‌పై వెళ్తున్నాడు. వాసాలమర్రి కమాన్ వద్ద కొండాపూర్‌వైపు నుంచి అతివేగంగా వెళ్లిన గుర్తు తెలియని వాహనం కారు బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో భిక్షపతికి తీవ్రగాయాలు కావడంతో స్థానికులు భువనగిరి జిల్లా కేంద్రం ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ప్రమాదానికి కారణమైన కారును సీసీ పుటేజీల ఆధారంగా గుర్తించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

రోడ్డు దాటుతుండగా బైక్ ఢీ కొని వృద్ధుడు..



షేక్‌యాసిన్ మియా (ఫైల్)

కనగల్ : రోడ్డు దాటుతున్న వృద్ధుడిని బైక్ ఢీకొనడంతో మృతి చెందాడు. ఈ ఘటన నల్లగొండ జిల్లా కనగల్ మండలం దర్వేశిపురం స్టేజీ వద్ద గురువారం సాయంత్రం జరిగింది. మృతుడి కుటుంబ సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ రశీద్ తెలిపిన వివరాల ప్రకారం.. చండూరు మండలం బంగారిగడ్డకు చెందిన షేక్‌యాసిన్‌మియా-హలీమా దంపతులు 15 ఏళ్ల క్రితం దర్వేశిపురం వలస వచ్చి ఇక్కడే మిఠాయి దుకాణం నిర్వహిస్తూ జీవనోపాధిని పొందుతున్నారు. గురువారం సాయంత్రం 4 గంటల సమయంలో యాసిన్‌మియా దుకా ణం అవతలి వైపునకు వెళ్తూ రోడ్డు దాటుతున్నాడు. ఈ క్రమ ంలో నల్లగొండ మండలం బుద్దారం గ్రామానికి చెందిన చిలకల అనిల్ దేవరకొండ నుంచి స్వగ్రామం బుద్దారానికి పల్సర్‌పై వేగంగా వస్తూ యాసిన్‌మియాను(75) బలంగా ఢీకొట్టాడు. ప్రమాదంలో యాసిన్‌మియా కాలువిరిగి తీవ్రగాయాలయ్యాయి. చికిత్స కోసం 108లో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొం దుతూ కొద్దిసేపటికే పరిస్థితి విషమించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు రఫీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు చెప్పారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేస్తామన్నారు.

మిర్యాలగూడలో గొర్రెల వ్యాపారి..



ప్రమాదంలో మృతి చెందిన శ్రీనివాస్‌రెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : నల్లగొండజిల్లా మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గొర్రెల వ్యాపారి మృతి చెందాడు. స్థానికులు, రూరల్ ఎస్ లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గొర్రెల వ్యాపారి పగడాల శ్రీనివాసరెడ్డి(55) వృత్తిలో భాగంగా బైక్‌పై హాలి యా వైపు వెళ్లి స్వగ్రామమైన తుంగపాడు వద్దకు చేరుకున్నాడు. ఇంటికి సమీపంలో రోడ్డుదాటుతుండగా హాలియా నుంచి మిర్యాలగూడ వైపు వస్తున్న కారు అదుపు తప్పి బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీనివాసరెడ్డి తన వాహనం పైనుంచి ఎగిరి కారు అద్దాలపై పడి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడు శ్రీనివాసరెడ్డి కుమారుడు శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్‌ఐ తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

న్యాయం చేయాలని రాస్తారోకో

కాగా న్యాయం కోసం గ్రామస్తులు కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై మృతదేహంతో సుమారు అర్ధగంట పాటు రాస్తారోకో నిర్వహించారు. దీంతో రోడ్డుకు ఇరువైపుల వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పరిస్థితి విషమంగా మారడంతో డీఎస్పీ రాజశేఖర్‌రాజు తుంగపాడు గ్రామానికి చేరుకొని మృతుడి కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో పాటు స్థానికులను సముదాయించడంతో ఆందోళన విరమించుకున్నారు.

భూనిర్వాసితులకు న్యాయం చేయాలి

నల్లగొండటౌన్, జూలై 24(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోతున్న బాధితులకు తగిన నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని మామిళ్లగూడెం భూనిర్వాసితులు డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రధానంగా భూబాధితులకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. పానగల్, ఆర్జాలబావి ఏరియాల్లో గజానికి రూ. 2100 ఉంటే రూ.10500 పెంచి ఇచ్చారని మామిళ్లగూడ ప్రాంతంలో కూడా రూ. 2100 ఉంటే రూ.5వేలు మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఒకే రోడ్డుకు ఒకే రేటు నిర్ణయించాలనే ఇదే నినాదంతో ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చినపుడు మీకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని చెప్పి ఇవాళ మమల్ని పట్టించుకునే నాథుడే లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించాలని, అందరికీ సమానంగా నష్టపరిహారం ఇచ్చేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బాధితులు రమాదేవి, హాస్య, ఖాజామొయినుద్దీన్, కార్తీక్‌నాయుడు, లింగయ్య, జాన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, సౌందర్య, పుష్పలత పాల్గొన్నారు.

రైలు కింద పడి బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

ఘట్‌కేసర్ రూరల్, జూలై 24(ఆంధ్రజ్యోతి): రైలుకింద పడి బీటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ పరిధి యనంపేట్‌లో చోటుచేసుకుంది. రైల్వే ఎఎస్‌ఐ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం. యాదాద్రి-భువనగిరి జిల్లా, అడ్డ గూ డూరు మండలం మానాయిగూడేనికి చెందిన ఉప్పుల రాజేందర్(21) పోచారం మునిసిపాలిటీ, యంనంపేట్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటూ ఇంజనీరింగ్ కళాశాలలో 4వ సంవత్సరం చదువుతున్నాడు. గురువారం తెల్లవారుజామున రా జేందర్ యనంపేట్ రైల్వేబ్రిడ్జి సమీపంలో మృతదేహం కనిపించింది. స్థానికులు గమనించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు. మృతుడి అడ్రస్ ఆధారంగా అతడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ కోటేశ్వర్‌రావు తెలిపారు. కాగా రాజేందర్ ఆత్మహత్యపై అనుమానం ఉందని రాజేందర్ కుటుంబ సభ్యులు రైల్వేపోలీసులకు ఫిర్యాదు చేశారు.

పేకాడుతున్న ఇద్దరి అరెస్టు

కోదాడరూరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా కోదాడ మండలం దొరకుంట గ్రామశివారులో పేకాట స్థావరంపై గురువారం పోలీసులు దాడి చేసి ఇద్దరిని అరెస్టు చేశారు. కోదాడ రూరల్ ఎస్‌ఐ సీహెచ్. గోపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. దొరకుంట గ్రామానికి చెందిన మాదంశెట్టి సత్యనారాయణ, తమ్మరకు చెందిన ఎల్.నరసింహారావును అరెస్టు చేసి నట్లు చెప్పారు. ఇద్దరి వద్ద నుంచి రూ. 5,450 నగదు, రెండు సెల్‌ఫోన్లు, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆచరణకు బీజం వేసిన ఆలోచన

- యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న పిడమర్తి అనిల్‌కుమార్
- స్నేహితులతో కలిసి స్టార్టప్ ఏర్పాటు
- కంపెనీ ఏర్పాటుకు ప్రయత్నాలు

ఉద్యోగం కోసం ఎదురుచూడటం మనమెందుకు అంత్రప్యూనర్స్ కావొద్దు అన్న ఓ నాయకుడికి మాటలు ఆ నలుగురిలో కొత్త ఆలోచనకు బీజం వేశాయి. లూప్ చార్జింగ్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్(ఎల్‌సీఎం) అనే స్టార్టప్‌ను స్థాపించారు. అందులో ప్రధాన భూమిక పోషించిన వారిలో సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలం తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన పిడమర్తి అనిల్‌కుమార్ ఒకరు. తన బృందంతో కలిసి ఎక్కువ మైలేజీను ఇచ్చే యంత్రాన్ని రూపొందించారు. స్వశక్తితో ఎదగాలనుకునే వారికి ఆదర్శంగా నిలిచారు.

(ఆంధ్రజ్యోతి-ఆత్మకూరు(ఎస్)





ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్ నుంచి ఇంజనీరింగ్ పట్టా అందుకుంటున్న పిడమర్తి అనిల్‌కుమార్, తన స్టార్టప్ కంపెనీ తయారు చేసిన అధిక మైలేజీనిచ్చే యంత్రం

తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుడు పిడమర్తి ప్రసాద్-కవిత దంపతుల చిన్నకుమారుడు అనిల్‌కుమార్. బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ ఎంపికైన అనిల్ హుజూర్‌నగర్‌లో పదవ తరగతి వరకు, గౌలిదొడ్డి సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ పూర్తి చేశారు. అదేవిధంగా ఖరగ్‌పూర్ ఐఐటీలో జియోలజీ విభాగంలో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. దాతల సహకారంతో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఈ ఏడాది ఇంజనీరింగ్ పూర్తి చేశారు.

మిత్రులతో కలిసి స్టార్టప్ స్థాపన

మనం ఒకరి కింద పనిచేయడం ఎందుకు, మనమే ఓ కంపెనీ పెట్టొచ్చు కదా అని ప్రయత్నాలు మొదలుపెట్టారు. తనతో చదువుకుంటున్న మిత్రులు జంబరపు వెస్లీ(కడప), ఇస్లావత్ నవీన్(ఖమ్మం), జయశ్రీ బేజ్(పశ్చిమబెంగాల్)తో స్టార్టప్ కంపెనీకి ఏర్పాటుకు సిద్ధమయ్యారు. ఎన్నో ఆలోచనల మధ్య ఎలక్ట్రికల్ వాహనాల్లో అధిక మైలేజీని ఇచ్చే యంత్రం తయారీకి శ్రీకారంచుట్టారు. లూప్ చార్జింగ్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్(ఎల్‌సీఎం) అనే బెంగుళూరులో స్టార్టప్‌ను స్థాపించారు. తమ వద్ద ఉన్న రూ.లక్షతో పాటు దాతలు సమకూర్చిన రూ.15 లక్షలతో యంత్రాన్ని రూపొందించారు. ఈ పరికరంతో ఎలక్ట్రికల్‌తో నడిచే ఏ వాహనం మైలేజీనైనా పెంచవచ్చు. మా ప్రయత్నంలో 20 కిలోమీటర్ల మైలేజీ ఇచ్చే వాహనం మా యంత్రంతో 50 కిలోమీటర్ల మేర అధికంగా ఇచ్చింది. ప్రస్తుతం కంపెనీ ఏర్పాటుచేసేందుకు ఫౌండర్ కోసం ఎదురుచూస్తున్నారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారికి అనిల్‌కుమార్ ప్రయత్నాలు ఆదర్శంగా నిలవడటమే కాకుండా వారిలో మనోధైర్యాన్ని నింపుతున్నాయి.

మా ప్రయత్నాలు ఫలించాయి



నలుగురు స్నేహితులతో కలిసి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి స్టార్టప్ కంపెనీ ఏర్పాటుచేశాం. దాతల సహకారంతో ఇప్పటి వరకు ఓ యంత్రాన్ని రూపొందించాం. మా యంత్రం ద్వారా మంచి ఫలితాలు వచ్చాయి. మైలేజీ పెరిగింది. ప్రస్తుతం స్టార్టప్‌ను కంపెనీగా మార్చేందుకు ఫౌండర్ కోసం ఎదురుచూస్తున్నాం.

పిడమర్తి అనిల్‌కుమార్, ఎల్‌సీఎం ఫౌండర్

కాంబోడియాలో సైబర్ మోసాలు..
105 మంది భారతీయుల అరెస్టు

» 138 ప్రాంతాల్లో కాంబోడియా పోలీసుల దాడులు

» 3,075 మంది అనుమానితుల పట్టివేత

న్యూఢిల్లీ, జూలై 24: కాంబోడియా కేంద్రంగా చైనా సైబర్ నేరగాళ్లు నిర్వహిస్తున్న కాల్ సెంటర్లపై అక్కడి పోలీసులు దాడులు జరిపారు. 15 రోజుల పాటు.. 138 ప్రాంతాల్లో జరిపిన ఈ దాడుల్లో మొత్తం 3,075 మంది అనుమానితులను అరెస్టు చేశారు. వీరిలో 105 మంది భారతీయులున్నారు. నిజానికి భారతీయులను ఉద్యోగాల పేరుతో కాంబోడియా, మయన్మార్ వంటి దేశాలకు తీసుకెళ్తున్న చైనా సైబర్ కేటుగాళ్లు.. వారిని అక్కడ నిర్బంధిస్తున్నారు. బలవంతంగా సైబర్ నేరాల కాల్ సెంటర్లు నిర్వహించేలా చేస్తున్నారు. మాట వినకుంటే.. కరెంటు షాకులివ్వడం, తిండితిప్పలు లేకుండా చేస్తూ.. హింసిస్తున్నారు. దీనిపై భారత ప్రభుత్వం పలు దఫాలుగా కాంబోడియా ప్రభుత్వంతో చర్చించింది. ఈ క్రమంలో కాంబోడియా పోలీసులు ఈ దాడులు జరిపారు. అరెస్టయిన వారిలో భారతీయులతోపాటు.. వివిధ దేశాల పౌరులు ఉన్నారు. కాగా.. ఈ దాడుల్లో అరెస్టయిన 105 మంది భారతీయులను వెనక్కి రప్పించేందుకు కేంద్ర హోంశాఖ చర్యలను ప్రారంభించినట్లు తెలుస్తోంది.

అమెరికాలో భారీగా పడిపోయిన జననాల రేటు

న్యూయార్క్, జూలై 24: అమెరికాలో సంతానోత్పత్తి దారుణంగా పడిపోతోంది. గతంలో ఎప్పుడూ లేనంత తక్కువగా గత ఏడాది జననాల రేటు నమోదైంది. 2024కు సంబంధించి వ్యాధి నియంత్రణ, నివారణ సెంటర్లు (సీడీసీ) తాజాగా విడుదల చేసిన గణాంకాల్లో సంతానోత్పత్తి తగ్గిపోయిన విషయం స్పష్టమైంది. జనాభా భర్తీ రేటు ప్రకారం సగటున ప్రతి మహిళకు 2.1 కంటే ఎక్కువగా పిల్లలు ఉండాల్సిన తరుణంలో.. అమెరికాలో జననాల రేటు 1.6 కంటే తక్కువగా నమోదైందని సీడీసీ వెల్లడించింది. 1960ల్లో యూఎస్‌లో జననాల రేటు సుమారు 3.5గా ఉంది. ఆ తర్వాత నుంచి క్రమంగా క్షీణిస్తూ వస్తోంది. జననాల రేటు తగ్గిపోతోందన్న హెచ్చరికల నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వం సంతానోత్పత్తిని పెంచడానికి ఇటీవల చర్యలు చేపట్టింది.

గర్భిణి అనుమానాస్పద మృతి

» భార్య మృతదేహంతో 3 రోజులు ఇంట్లోనే భర్త

» స్థానికులు గమనించడంతో పరారీ

బెంగళూరు, జూలై 24(ఆంధ్రజ్యోతి): బెంగళూరు నగర పరిధిలోని హెణ్ణూరు థణిసంద్రలో ఓ గర్భిణి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఆమె మృతదేహంతో భర్త ఇంట్లోనే మూడు రోజులపాటు గడిపాడు. ఆ ఇంట్లోంచి దుర్వాసన రావడంతో స్థానికులు గమనించారు. దీంతో బుధవారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివం, ఆయన భార్య సుమన్ ఆ ఇంట్లో నివసించేవారు. శివం పెయింటింగ్ పనులు చేసేవాడు. మూడురోజుల కిందట సుమన(22) అనుమానాస్పదంగా మృతి చెందింది. ఆ రోజు శివం పనుల కోసం బయటకు వెళ్లాడు. భార్య మృతిచెందాక పనులకు వెళ్లాడా, ఆయన వెళ్లాక ఆమె మృతిచెందిందా అన్నది స్పష్టత లేదు. కానీ ఆ మరుసటి రోజు భార్య మృతదేహం వద్దే శివం గడిపినట్లు, అక్కడే మద్యం సేవించి, భోజనం చేసిన ఆనవాళ్లు ఉన్నాయి. మూడో రోజు బుధవారం ఇంటి నుంచి దుర్వాసన రావడం మొదలైంది. దీంతో స్థానికులు ఆ రోజు మధ్యాహ్నం ఇంట్లోకి వెళ్లగా.. శివం ఒక్కసారిగా అక్కడి నుంచి పారిపోయాడు. వెంటనే వారు హెణ్ణూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సుమన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని, శివం కోసం గాలిస్తున్నారు. సుమన మృతికి కారణాలను పోలీసులు అన్వేషిస్తున్నారు.

అనిల్ అంబానీ సంస్థలపై ఈడీ దాడులు

న్యూఢిల్లీ, జూలై 24: మూడువేల కోట్ల రూపాయల బ్యాంకు రుణ మోసం, నగదు అక్రమ చలామణీ కేసు దర్యాప్తులో భాగంగా.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ కంపెనీలు, ఎస్ బ్యాంకుకు చెందిన 35 కార్యాలయాలపై దాడులు చేశారు. నగదు అక్రమ చలామణీ నిరోధక చట్టం కింద 25 మందిని ప్రశ్నించారు. ఆయా కార్యాలయాల నుంచి పలు పత్రాలు, కంప్యూటర్ ఉపకరణాలను (ఎక్స్‌టర్నల్ హార్డ్ డిస్కులు, పెన్‌డ్రైవ్‌ల వంటివి) స్వాధీనం చేసుకున్నారు. 2017-2019 మధ్య 'ఎస్ బ్యాంకు' అధికారులకు రిలయన్స్ గ్రూపు కంపెనీలు లంచాలు ఇచ్చి.. ఆ బ్యాంకు నుంచి రూ.3000 కోట్ల మేర రుణాలు పొంది, ఆ రుణాలను అక్రమంగా దారి మళ్లించాయన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఆ రుణాల మంజూరుకు ఎస్‌బ్యాంకు వర్గాలు పలు నిబంధనలను ఉల్లంఘించాయని.. పాత తేదీతో రూపొందించిన రుణ మంజూరు గుర్తింపు పత్రాలను ఉపయోగించాయని.. మంజూరైన రుణాలను రిలయన్స్ గ్రూప్‌లోని పలు ఇతర సంస్థలకు, షెల్ కంపెనీలకు మళ్లించారని ఆరోపణలు రావడంతో.. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) 2022 సెప్టెంబరులో రెండు కేసులు నమోదు చేసింది. ఈ రెండు కేసుల్లోనూ ఎస్ బ్యాంకు సహ వ్యవస్థాపకుడు, ఆ బ్యాంకు మాజీ ఎండీ రాణా కపూర్ పేరును సీబీఐ ప్రస్తావించింది. సీబీఐ పెట్టిన రెండు కేసులతోపాటు.. ఈ వ్యవహారానికి సంబంధించి నేషనల్ హౌసింగ్ బ్యాంక్, సెబీ, నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ, బ్యాంక్ ఆఫ్ బరోడా ఇచ్చిన నివేదికల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. బ్యాంకులను, షేర్‌హోల్డర్స్‌ను, ఇన్వెస్టర్లను, ఇతర ప్రభుత్వ సంస్థలను మోసం చేసి ప్రజాధనాన్ని దారి మళ్లించడానికి పక్కా ప్రణాళికతో ఈ ఫ్రాడ్‌కు రూపకల్పన చేసినట్టు ఆయా సంస్థలు ఇచ్చిన నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అప్పట్లో రిలయన్స్ గ్రూప్ కంపెనీలకు రుణం మంజూరు కావడానికి ముందే.. ఎస్ బ్యాంకు ప్రమోటర్లు 'నగదు (లంచం)' అందుకున్నట్టుగా ఈడీ తన ప్రాథమిక దర్యాప్తులో గుర్తించిందని విశ్వసనీయవర్గాల సమాచారం. ఎస్‌బ్యాంకు వద్దే కాదు.. కెనరా బ్యాంకు వద్ద సైతం ఆర్‌కామ్ ఇదే తరహాలో లంచాలిచ్చి రూ.1050 కోట్లకు పైగా రుణాలను పొందిన వైనంపైనా ఈడీ దృష్టి పెట్టినట్టు సమాచారం. రిలయన్స్ మ్యూచువల్ ఫండ్ సంస్థ బ్యాంకులు జారీ చేసే ఏటీ-1 (అడిషనల్ టైర్-1) బాండ్లలో రూ.2850 కోట్ల దాకా పెట్టుబడి పెట్టిందని.. అందుకు బదులుగా ఆయా బ్యాంకులు రుణాలు మంజూరు చేశాయని ('క్విడ్ ప్రో కోగా') ఈడీ భావిస్తున్నట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. కాగా.. ఈడీ సోదాలతో తమ వ్యాపార కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావమూ పడలేదని రిలయన్స్ పవర్, రిలయన్స్ ఇన్‌ఫ్రా కంపెనీలు వేర్వేరు ప్రకటనలు చేశాయి. ఈడీ సోదాలకు సంబంధించి మీడియా కథనాల్లో పేర్కొంటున్న ఆరోపణలు రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఆర్‌కామ్) లేదా రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్) పదేళ్ల క్రితం జరిపిన లావాదేవీలకు సంబంధించినవని వెల్లడించాయి.

ఇదేం తీర్పు?

» నటుడు దర్శన్‌కు కర్ణాటక హైకోర్టు బెయిల్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం



బెంగళూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): చిత్రదుర్గ రేణుకాస్వామి హత్య కేసులో కన్నడ నటుడు దర్శన్, ఇతర నిందితులకు బెయిల్ మంజూరుచేసిన హైకోర్టుపై సుప్రీంకోర్టు ఆగ్రహించింది. 'వివేకాన్ని వాడే హైకోర్టు ఈ ఆదేశాలు ఇచ్చిందా?' అని ఘాటుగా ప్రశ్నించింది. న్యాయ విచక్షణాధికారం తీవ్రంగా దుర్వినియోగం అయిందని వ్యాఖ్యానించింది. బెయిల్ ఆదేశాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై నిర్ణయాన్ని సుప్రీంకోర్టు రిజర్వులో ఉంచింది. 'ఇలాంటి కేసుల్లో బెయిల్ ఇవ్వవచ్చా? హైకోర్టు చేసిన తప్పునే మేం కూడా చేయదలుచుకోలేదు. బెయిల్ తీర్పును ఇచ్చేముందు విచక్షణాధికారాన్ని కోర్టు ఉపయోగించిందో లేదో పరిశీలించాలని అనుకుంటున్నాం. అందువల్ల పిటిషన్‌పై తొందరపడి తీర్పు ఇవ్వడంగానీ, విడుదలకు లేక శిక్షలకు ఆదేశాలు ఇవ్వడంగానీ చేయబోం" అని న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా.. దర్శన్, ఇతర నిందితులకు బెయిల్ ఇచ్చిన తీరును బెంచ్ తప్పుబట్టింది. "ప్రతి బెయిల్ తీర్పును హైకోర్టు ఇలాగే రాస్తుందా? ఈ కేసును హైకోర్టు చూసిన దృష్టి ఎక్కువగా మమ్మల్ని ఇబ్బంది పెట్టింది. సెషన్స్ కోర్టు జడ్జి అయితే అర్థం చేసుకోవచ్చు. కానీ, హైకోర్టు న్యాయమూర్తి ఇలాంటి పొరపాటు చేయడమేంటి? ఇంతేనా జడ్జి అవగాహన?. ఇది కుట్ర, హత్యలకు సంబంధించిన కేసు కావడంతో మా స్వరం కొంచెం కటువుగానే ఉంటుంది." అని బెంచ్ తెలిపింది. రేణుకాస్వామి హత్య కేసులో నటుడు దర్శన్, నటి పవిత్రాగౌడ, ఇతర నిందితులకు గత ఏడాది డిసెంబరు 13న కర్ణాటక హైకోర్టు బెయిల్ ఇచ్చింది. దీనిపై కర్ణాటక ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారణ సందర్భంగా ఈ కేసులో పవిత్ర పాత్రపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. "అంతా మీవల్లే జరిగింది. మీరు అక్కడ లేకపోతే ఏ2 పట్టించుకునేవారుకాదు. ఏ2 స్పందించకపోతే మిగతావారూ పట్టించుకునేవారు కాదు. మొత్తం సమస్యకు మీరే కారణం." అంటూ ఆగ్రహించింది. దీనిపై పవిత్ర తరఫు న్యాయవాది స్పందిస్తూ.. "ఆమెకు (రేణుకాస్వామి నుంచి) అభ్యంతరకర మెజేస్‌లు వచ్చేవి. నేరుగా మాట్లాడిన కాల్ రికార్డులు లేవు. అపహరణ, హత్యతో ఆమెకు సంబంధం ఉన్నట్టు ఆధారాలు లేవు" అని వాదించారు. అయితే, తాము వాదనల లోతుల్లోకి వెళ్లదలుచుకోలేదని బెంచ్ స్పష్టం చేసింది. గార్డులు కిరణ్, పునీత్‌ల వాంగ్మూలాలను హైకోర్టు ఎందుకు తిరస్కరించిందని బెంచ్ నిలదీసింది. కర్ణాటక ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. కాల్ డేటా రికార్డులు, లోకేషన్ పిన్‌లు, దుస్తులపై, వాహనంలో దొరికిన డీఎన్‌ఏ, ఇతర ఆధారాలు వారిద్దరి వాంగ్మూలాలను ధ్రువీకరించాయని వాదించారు. సాక్ష్యాధారాల తీరుపై బెంచ్ పలు ప్రశ్నలు సంధించింది. "నిందితుల నుంచి మీరు మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. దాడి దృశ్యాలను దానిలో ఎలా బంధించారు?." అని ప్రశ్నించింది. దీనికి లూథ్రా బదులిస్తూ.. దాడి ఫొటోలు ఏ2కు ఫార్వర్డ్ అయ్యాయని, తనను కొట్టవద్దు అని హతుడు వేడుకొంటుండగా తీసిన ఫొటో కూడా అందులో ఉన్నదని తెలపగా, బెంచ్ విస్మయానికి గురయింది. "ఒకవైపు కొడుతున్నారు.. మరోవైపు ఫొటోకు పోజు ఇస్తున్నారు.. నిజంగా నమ్మలేకపోతున్నాం." అని వ్యాఖ్యానించింది. వారు తమ అభిమాన నటుడి కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉండే దర్శన్ అభిమాన సంఘానికి చెందినవారని లూథ్రా వివరించారు. "ఇదో కిరాతక హత్య. సోషల్ మీడియాలో పోస్టు చేశారనే కారణంగా రేణుకాస్వామిని కిడ్నాప్ చేసి కిరాతకంగా హతమార్చారు. నిందితులు దర్శన్, పవిత్రగౌడ సహా అందరి కండిషన్ బెయిల్‌ను రద్దు చేయాలి" అని ఆయన కోరారు. కాగా, దర్శన్ తరఫు న్యాయవాది కపిల్‌సిబల్ మరో కేసును వాదించేందుకు వెళ్లడంతో లిఖితపూర్వక వాదనల కోసం వారంరోజుల గడువు ఇస్తున్నామని బెంచ్ తెలిపింది. దీంతో బెయిల్ రద్దు కావచ్చునని నిందితులలో భయం పట్టుకుంది. నిందితులకు వ్యతిరేకంగానే తీర్పు ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. 'డెవిల్' సినిమా షూటింగ్ కోసం నటుడు దర్శన్ థాయ్‌లాండ్‌కు వెళ్లిన విషయం తెలిసిందే.

నకిలీ ఓట్లను అనుమతించేదే లేదు

» ఓటర్ల తొలగింపు అబద్ధం: సీఈసీ

» బిహార్‌లో ప్రత్యేక సవరణకు సమర్థన

న్యూఢిల్లీ, జూలై 24: బిహార్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ(ఎస్‌ఐఆర్)ను ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ గట్టిగా సమర్థించుకున్నారు. నకిలీ ఓటర్లు ఓటేయడానికి అనుమతించే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్రంలో అసలైన ఓటర్లను తీసివేస్తున్నామన్న విపక్షాల ఆరోపణలను ఖండించారు. ఈ ప్రక్రియను దేశవ్యాప్తంగా అమలు చేయబోతున్నట్లు ఆయన తాజాగా ప్రకటించారు. అయితే కర్ణాటకలో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని.. నూరు శాతం రుజువులున్నాయని.. ఒక నియోజకవర్గంలో వందలు, వేల అదనపు ఓటర్లను చేర్చారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. అయితే నిరాధార ఆరోపణలు చేయొద్దని, రాజ్యాంగ సంస్థను బెదిరిస్తున్నారని ఈసీ ఆక్షేపించింది. కాగా, బిహార్లో ప్రత్యేక సవరణను నిరసిస్తూ ఇండియా కూటమి ఎంపీలు గురువారం పార్లమెంటు ద్వారం వద్ద వరుసగా నాలుగో రోజూ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రాహుల్ ఈసీపై విరుచుకుపడ్డారు. కర్ణాటకలో ఓ లోక్‌సభ నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. దీనిపై 90 శాతం కాదు.. నూరు శాతం రుజువులు చూపిస్తామని తెలిపారు. అయితే.. రాహుల్ చేసిన ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. నిరాధార ఆరోపణలు చేయడమే గాక.. రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఎన్నికల కమిషన్‌ను ఆయన బెదిరిస్తున్నారని విమర్శించింది.

జడ్జిల నియామకంలో జాప్యంపై విచారణ

» రెండు వారాల తర్వాత చేపట్టనున్న సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, జూలై 24: జడ్జిల నియామకంపై కొలీజియం చేస్తున్న సిఫార్సులను ఆమోదించకుండా కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తుండడాన్ని ప్రశ్నిస్తూ దాఖలైన వ్యాజ్యాలపై విచారణ జరిపేందుకు గురువారం సుప్రీంకోర్టు అంగీకారం తెలిపింది. రెండు వారాల తరువాత విచారణ చేపడుతామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం పేర్కొంది. ఈ పిటిషన్లను 2023లోనే లిస్టు చేశారని, అనంతరం ఆకస్మికంగా వాటిని జాబితా నుంచి తొలగించారని సీనియర్ న్యాయవాది అరవింద్ దాతర్, న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు.

చెర్వుగట్టుపై వైభవంగా లక్ష పుష్పార్చన

నార్కట్‌పల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి మండలంలోని ప్రసిద్ధ శైవక్షేత్రం చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానంపై గురువారం లక్ష పుష్పార్చన మహోత్సవం వైభవంగా జరిగింది. ఓ వైపు ముసురు పడుతున్నా అమావాస్య సందర్భంగా నిర్వహించే ఈ వేడుకకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వర్షంలో తడుస్తూనే మూడు గుండ్ల దర్శనానికి క్యూ కట్టారు. నిద్రించేందుకు స్థలం కొరతతో ఇబ్బంది పడ్డారు. కాగా గర్భాలయం నుంచి పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను సన్నాయి వాయిద్యాలు భక్తుల శివన్నామ స్మరణల మధ్య మహా మంటపానికి చేర్చారు. ఆలయ ఉప ప్రధానార్చకుడు సతీశ్ శర్మ సహార్చకులు సురేశ్ శర్మ, శ్రీకాంత్ శర్మ వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య విశేషపుష్పాలతో ఉత్సవమూర్తులను అభిషేకించారు. స్వామి పాదాల చెంత పూజలనందుకున్న పుష్పాల కోసం భక్తులు పోటీపడ్డారు. స్వామి వారి పుష్కరిణిలో స్నానమాచరించి పార్వతీ జడల రామలింగేశ్వరునితో పాటు గుట్టపైన ఉన్న ఉపాలయాలు, గుట్ట కింద ఉన్న పార్వతీ అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. పాదరక్ష, కోడె మొక్కులను తీర్చుకున్నారు. ఈ వేడుకలో దేవస్థాన ఈవో సిరికొండ నవీన్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



లక్షపుష్పార్చన వేడుకను నిర్వహిస్తున్న అర్చకులు




లక్ష పుష్పార్చన వేడుకకు హాజరై కొండపైన నిద్రిస్తున్న భక్తులు

యాదగిరిక్షేత్రంలో నేటినుంచి శ్రావణ సందడి

● సత్యదేవుని వ్రత టికెట్ ధర రూ.200పెంపు

యాదగిరిగుట్ట, జూలై 24 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం నుంచి శ్రావణ సందడి ప్రారంభం కానుంది. శుక్రవారం, శ్రావణమాసం లక్ష్మీదేవికి ప్రీతికరమైనవి కావడంతో ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకోనుంది. ప్రత్యేకంగా సత్యనారాయణస్వామి, వరలక్ష్మీ వ్రతాలు ఆచరించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. కొండకింద వ్రత మండపంలో వేర్వేరుగా రెండు హాళ్లలో 500మంది ఒకేసారి వ్రతంలో పాల్గొనవచ్చు. నాలుగు విడతల్లో (ఉదయం 7.30, 10.00, మధ్యాహ్నం 12.00, సాయంత్రం 4.00గంటలు) నిర్వహించే వ్రతాలకు ఇప్పటివరకు రుసుము రూ.800 వసూలు చేస్తుండగా, రూ.200 పెంచారు. గతంలో రూ.800 టికెట్టుతో ఆరు కొబ్బరికాయలు, 260 గ్రాముల చక్కెర, 250 గ్రాముల గోధుమరవ్వ, 200 గ్రాముల బియ్యం, 21 పోకలు, తమలపాకులు, ఐదు ఖర్జూరాలు, 15 గ్రాముల కుంకుమ, పసుపు, 20 గ్రాముల బుక్కగులాల్, 10 గ్రాముల గులాల్, కాజు, కిస్మిస్‌లు, దూది, 20/20 తెల్ల వస్త్రం, ఒక కుడుక, 20గ్రాముల నూనె, ఐదు గ్రాముల తేనె, 50 గ్రాముల నెయ్యి, పంచామృతం, జాకెట్ ముక్క అందిస్తున్నారు. అదనంగా రూ.200 పెంచటంతో పాటు దంపతులకు అదనంగా శెల్ల(ఉత్తరీయం), లక్ష్మీనారసింహులు, సత్యదేవుని ప్రతిమలు అందించనున్నారు.



కొండకింద సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించే మండపంలో ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది

నేడు టికెట్ కౌంటర్ ప్రారంభం

స్వామివారి భక్తుల సౌకర్యార్థం కొండపైన ప్రసాద టికెట్ల కౌంటర్‌ను శుక్రవారం ప్రారంభించనున్నారు. గతంలో టికెట్లు, ప్రసాదాలు పొందేందుకు వేర్వేరుగా కౌంటర్లు ఏర్పాటు చేశారు. శివాలయం ఎదురుగా కౌంటర్‌లో టికెట్ తీసుకుని ప్రసాదాల కోసం 50 మెట్లెక్కి దిగాల్సి వస్తోంది. భక్తుల ఇబ్బందులు తొలగించేందుకు ప్రధానాలయ ఈశాన్య దిశలో(తిరువీధుల్లో) అఖండ దీపారాధన పక్కన ప్రసాద టికెట్ల కౌంటర్‌ను ఏర్పాటుచేసినట్లు ఆలయ ఈవో ఎస్.వెంకట్రావు తెలిపారు. రద్దీ ఉన్న సమయంలో శివాలయం ఎదురుగా ఉన్న కౌంటర్‌లోనూ టికెట్లు ఇస్తామన్నారు.

యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా నిత్య పూజలు

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్యక్షేత్రంలో గురువారం నిత్య కైంకర్యాలు పాంచరాత్రాగమశాస్త్ర రీతిలో వైభవంగా నిర్వహించారు. విష్వక్సేనుడి తొలిపూజలతో కల్యాణతంతు కొనసాగింది. కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి శేషవస్త్రాలు, ఆశీర్వచనం అందజేశారు. ముందుగా సుదర్శన శతక పఠనంతో హోమం పూజలు నిర్వహించారు. కొండపైన శివాలయంలో శ్రీపర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామికి నిత్య పూజలు, యాగశాలలో నిత్య రుద్రహవనం శైవాగమ పద్ధతిలో నిర్వహించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.9,38,408 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు.



ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనారసింహులు

ఆయకట్టులో వరినాట్లు షురూ

● మహిళా కూలీలకు పెరిగిన డిమాండ్

● దూరప్రాంతాల నుంచి రప్పించుకుంటున్న రైతాంగం

మిర్యాలగూడ అర్బన్, జూలై 24(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయడంతో ఆయకట్టు రైతుల మోములో ఆనందం వెల్లివిరుస్తోంది. ప్రస్తుతం సాగర్ ఎడమకాల్వకు 5వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. దీంతో ఆయకట్టులో వరిసాగు సందడి మొదలైంది. ఇప్పటికే బోరు బావులు, చెరువులు, కుంటల నీటి ఆధారంగా పెంచిన నారుమళ్లు నాటే దశకు చేరుకున్నాయి. సాగర్‌కాల్వకు నీటి విడుదల చేస్తుండటంతో రైతులు వరి నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారు. సాగు పనుల్లో కర్షకులు తలమునకలై కనిపిస్తున్నారు. వానాకాలం సీజన్‌లో రైతులు అత్యధికంగా సన్నరకాలైన 101, పద్మపూజ, పూజ, చిట్టిపొట్టి, సాంబమసూరి వంటి వరి రకాలకు ప్రాధాన్యమిచ్చారు. పెరిగిన నారుమళ్లను 30 రోజులలోపు నాటుకుంటే పిలకలు అధికంగా వచ్చి దిగుబడులు పెరుగుతాయన్న ఆశాభావంతో నాట్లు వేసేందుకు రైతులు పోటీ పడుతున్నారు.

కూలీలకు డిమాండ్

వరినాట్లు మొదలుపెట్టడంతో మహిళా కూలీల అవసరం పెరిగింది. డిమాండ్‌కు అనుగుణంగా కూలీలు స్థానికంగా దొరక్కపోవడంతో రైతులు పొరుగు ప్రాంతాలపై దృష్టి సారిస్తున్నారు. ఆయకట్టు టేలాండ్ ప్రాంతాల్లో వరినాట్లు మొదలయ్యేందుకు మరో పది రోజుల వ్యవధి ఉండటంతో ఆయా ప్రాంతాల కూలీలకు అడ్వాన్స్‌లిచ్చి రప్పించుకుంటున్నారు. వేములపల్లి, మిర్యాలగూడ మండలాల్లో వరినాట్లు వేసేందుకు దామరచర్ల, అడవిదేవులపల్లి, నిడమనూరు, త్రిపురారం మండలాల నుంచి కూలీలు తీసుకువస్తున్నారు. దీంతో రైతాంగానికి కాసింత ఊరట దక్కి వరి నాట్లు ఊపందుకుంటున్నాయి.



సాగర్ ఆయకట్టులో వరినాట్లు వేస్తున్న మహిళలు

పెరిగిన కూలీ రేట్లు

సాగర్ ఆయకట్టుతో పాటు ఆయకట్టేతర ప్రాంతాల్లోనూ ఏకకాలంలో వరినాట్లు మొదలయ్యాయి. దీంతో కూలీల కొరత ఉత్పన్నమైంది. ఈ నేపథ్యంలో కూలీ రేట్లు పెరిగాయి. ఎకరం విస్తీర్ణంలో వరి నాటు వేసేందుకు రూ.4100 ఉన్న కూలీ రేటు 4800కు పెరిగింది. మహిళా కూలీ రేటు రూ.500 నుంచి 600 చేరగా, మగ కూలీలకు రూ.1000నుంచి 1200లకు చేరింది. దమ్ము చక్రాల రేట్లు సైతం గంటకు రూ.1200 నుంచి 1400లకు పెంచారు. రైతుల్లో పోటీతత్వం పెరగడంతో కూలీల రేట్లు పెరిగినట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు. పెట్టుబడి భారమవుతున్నా సాగు పనులు సకాలంలో పూర్తిచేయాలన్న తలంపుతో ముందుకెళ్తున్నామంటూ పలువురు రైతులు పేర్కొంటున్నారు. మరో వారం, పదిరోజుల్లో వరినాట్లు వేసే మహిళా కూలీల కొరత అధికమయ్యే అవకాశం ఉంటుందని భావిస్తున్న ఆయకట్టు ప్రాంతాల రైతాంగం బీహార్ కార్మికులను రప్పించుకునేందుకు సిద్ధపడుతున్నారు.

స్థానికంగా పనులు లేక వలస



మా ఊర్లో వరినాట్లు మొదలయ్యేందుకు వారం, పది రోజులు పడుతుంది. సాగర్ ప్రధానకాల్వ దగ్గరలోని రైతులు వరినాట్లు వేసేందుకు పిలుస్తున్నారు. దీంతో రోజూ 15నుంచి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలకు నాట్లు వేసేందుకు వెళ్తున్నాం. స్థానికంగా సాగు పనులు మొదలు పెట్టకపోవడంతో ఖాళీగా ఉండలేక ఇతర గ్రామాలకు వలసవెళ్తున్నాం.

- పానుగోతు జ్యోతి, మేస్త్రీ, జాలుబావితండా

ఎకరానికి రూ.6వేలు ఖర్చు



వరినాట్లు పూర్తి చేసేందుకు కూలీలు దొరకడంలేదు. పక్క గ్రామాల నుంచి తీసుకొని రావాల్సి వస్తోంది. దీంతో నాటు కూలీ పెరగడంతో పాటు అదనంగా రవాణా చార్జీలు చెల్లించాల్సి వస్తోంది. ఈ ఖర్చులన్నీ కలుపుకొని ఎకరం పొలం నాటు వేయించేందుకు రూ.6 వేల వరకు ఖర్చు వస్తోంది. అయినా విధిలేని పరిస్థితిల్లో భరించాల్సి వస్తోంది.

- ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, రైతు, వేములపల్లి

నిండు కుండలా మూసీ

● నేడు ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత ● దిగువ గ్రామాలను అప్రమత్తం చేసిన అధికారులు

కేతేపల్లి, సూర్యాపేటరూరల్, జూలై 24(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత రెండో పెద్ద సాగునీటి వనరుగా ఉన్న మూసీ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువలో ఉంది. 645అడుగులు(4.46టీఎంసీ)ల పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం గల మూసీ ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 643.50అడుగులు(4టీఎంసీ)లుగా ఉండగా 1427క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుంది. ఈ పరిస్థితుల్లో ఎగువ మూసీ పరివాహక ప్రాంతాలు, హైదరాబాద్ నగరంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు మూసీ ప్రాజెక్టుకు వచ్చే ఇన్‌ఫ్లో మరింత పెరిగే వీలుంది. ఈ నేపథ్యంలో ఆయకట్టు గ్రామాలు, దిగువ మూసీ పరివాహక గ్రామాల ప్రజలను అప్రమత్తం చూస్తూ గురువారం సాయంత్రం నీటిపారుదల శాఖ ఈఈ వెంకటరమణ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రాజెక్టు రెండు క్రస్టు గేట్లను శుక్రవారం ఉదయం ఎత్తి 1260క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేయనున్నట్లు తెలిపారు. మూసీ పరివాహక దిగువ గ్రామాల ప్రజలు రాబోయే రెండు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఆయా గ్రామాల రైతులు తమ పాడి పశువులు, మేకలు, గొర్రెలు, వ్యవసాయ పశువులను మేతకు, తాగునీటికి మూసీ నది పరిసరాల్లోకి రాకుండా చూసుకోవాలని సూచించారు. రైతులు సైతం నది పరిసరాల్లోకి వెళ్లవద్దని కోరారు.

అప్రమత్తంగా ఉండాల్సిన గ్రామాలు

సూర్యాపేట జిల్లా పరిధిలో.. రత్నపురం, రామారం, టేకుమట్ల, కాసరబాద, పెన్‌పహాడ్ అనాజిపురం, అనంతారం, దోసపహాడ్, దాచారం, సజ్జపురం, ఎల్లారం, సోమారం, చింతకుంట్ల, మూసీఒడ్డు సింగారం, ఎల్లాపురం, శూన్యంపహాడ్

నల్లగొండ జిల్లా పరిధిలో.. బొప్పారం, కాసనగోడు, చీకటిగూడెం, ఉప్పలపహాడ్, కొత్తపేట, కొప్పోలు, భీమారం, ఆమనగల్లు, లక్ష్మీదేవిగూడెం, రావులపెంట, నర్సింహుల గూడెం, తక్కెళ్ళపహాడ్, తడకమళ్ళ, కాల్వపల్లి ఆలగడప, ముల్కలకాల్వ, రాయినిపాలెం, కేశవాపురం, తుంటకుంటవిల్లా, వాడపల్లి, వజీరాబాద్

డిండి రిజర్వాయర్‌కు స్వల్పంగా వచ్చి చేరుతున్న వరద ప్రవాహం

డిండి: ఎగువన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కురుస్తున్న వర్షాలకు డిండి రిజర్వాయర్‌కు స్వల్పంగా వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టం 36 అడుగులు(2.4 టీఎంసీలు) కాగా ప్రస్తుతం 15.6 అడుగులకు చేరిందని ప్రాజెక్టు ఏఈ సాయికుమార్ తెలిపారు. ఎగువనుంచి 219 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందన్నారు.

వైజాగ్‌కాలనీ కృష్ణాపరివాహక ప్రాంతానికి పెరిగిన వరద నీరు

నేరేడుగొమ్ము: శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడంతో కృష్ణాపరివాహక ప్రాంతమైన నేరేడుగొమ్ము మండలం వైజాగ్‌కాలనీ పరిహారక ప్రాంతానికి వరద పెరుగుతోంది. చేపల వేటతో ఉపాధి లభిస్తుందని మత్స్యకారులు తెలిపారు.

వెంకేపల్లిలో షూటింగ్



షూటింగ్‌లో పాల్గొన్న నటి రాశి

మర్రిగూడ, జూలై 24(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని వెంకేపల్లి గ్రామంలో షూటింగ్ సందడి నెలకొంది. శ్రీకర స్టూడియో బ్యానర్‌పై నిర్మితమవుతున్న 'గ్రామ పంచాయతీ' సినిమాలోని కొన్ని సన్నివేశాలను గురువారం చిత్రీకరించారు. సినిమాలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్న నటి రాశి షూటింగ్‌లో పాల్గొన్నారు. నేటి సమాజంలో జరుగుతున్న రాజకీయాలు, స్థానిక ఎన్నికల నేపథ్యంపై చిత్రం తెరకెక్కుతుందని దర్శకుడు సురిగి వెంకటేష్‌గౌడ్ తెలిపారు.

కృత్రిమపాదాల శిబిరం 27న

మిర్యాలగూడ టౌన్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని రైస్‌మిల్లర్స్ భవనంలో ఈ నెల 27వ తేదీన కృత్రిమపాదాల ఉచిత శిబిరాన్ని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు క్లబ్ సభ్యులు రంగా హరినాథ్, గౌరు దయాకర్, రాయపుడి భవాని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాదవశాత్తు కాళ్లు కోల్పోయిన వారికి శిబిరంలో కృత్రిమపాదాలు అందజేసేందుకు నిపుణులు కొలతలు సేకరిస్తారని పేర్కొన్నారు. దురదృష్టవశాత్తు కాళ్లు కోల్పోయిన వారు 9849211113, 9848003779, 9652414848 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

గ్రంథాలయ పిరియడ్‌ను సమర్థంగా నిర్వహించాలి

మర్రిగూడ, జూలై 24 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలో గ్రంథాలయ పిరియడ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంఈవో బిట్టు శ్రీనివాస్ అన్నారు. గురువారం నెలవారీ కాంప్లెక్స్ సమావేశంలో భాగంగా మర్రిగూడ జడ్పీ హైస్కూల్‌లో పాఠశాల గ్రంథాలయాలు రీడింగ్ కార్నర్ నిర్వహణపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఉదావత్ లచ్చిరాంనాయక్, వెంకటేష్‌కుమార్, రజనీకాంత్, కళా శ్రీనివాస్, అయితరాజు నాగయ్య, విట్టల్ లక్ష్మి, రాజేశ్వరి, అల్వాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇళ్ల సమస్యలను పరిష్కరించాలి : ఎమ్మెల్సీ సత్యం

నల్లగొండరూరల్, జూలై 24(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలెక్టర్‌ను కోరారు. మునుగోడులో జరిగిన సమావేశంలో లబ్ధిదారుల ఇబ్బందులను ఆమెకు వివరించారు. ఇంటి స్థలం విషయంలో ఒక ఇంటికి, మరో ఇంటి మధ్య రెండు ఫీట్ల దూరం ఉండాలనే నిబంధనను తొలగించాలని సూచించారు. ఈ మేరకు స్పందించిన కలెక్టర్ హౌసింగ్ పీడీతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలి

● మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్‌అహ్మద్

రామగిరి, జూలై 24(ఆంధ్రజ్యోతి): నల్లగొండ పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్‌అహ్మద్ కోరారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా మునిసిపాలిటీలోని మునిసిపల్ కౌన్సిల్‌హాల్‌లో గురువారం పట్టణంలోని మాంసం దుకాణదారులు, కిరాణం అండ్ జనరల్ స్టోర్స్ యజమానులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి మనుగడకు ప్రమాదకరంగా మారిన ప్లాస్టిక్‌ను నివారించేందుకు ప్రతీఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్లాస్టిక్ భూతం రోజురోజుకూ పర్యావరణాన్ని కలుషితం చేస్తోందని అన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలను పాటించాలని అన్నారు. నిబంధనలు ఉల్లఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని దుకాణాలపై దాడులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సహాయ కమిషనర్ రవీందర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్‌అహ్మద్

'మధ్యాహ్న' కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండరూరల్, జూలై 24(ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ డిమాండ్ చేశారు. నల్లగొండ పట్టణ పరిధిలోని పానగల్ ప్రభుత్వ పాఠశాలలోని మధ్యాహ్న భోజన కార్మికులను గురువారం కలిసి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలల కొద్ది బిల్లులు రాక, చేసిన పనికి వేతనాలు రాక మధ్యాహ్న భోజన కార్మికులు ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులను పస్తులు ఉంచలేక కార్మికులు అప్పులు తెచ్చి భోజనాలు వండి పెడుతున్నారని అన్నారు. వెంటనే పెండింగ్ బిల్లుల, వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై జూలై 28వ తేదీన కలెక్టరేట్ ఎదుట ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం ఆగస్టు 6వ తేదీన హైదరాబాద్‌లోని విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆందోళన కార్యక్రమాలకు కార్మికులు అధిక సం ఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు అద్దంకి నర్సింహ, సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, పుష్పలత, ఇందిర, సైదమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



కార్మికుల సమస్యలను తెలుసుకుంటున్న సత్యనారాయణ

సమాచారం

'ఇందిరమ్మ' అవకతవకలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

శాలిగౌరారం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లలో అవతవకలు జరిగినట్లు బీఆర్ఎస్ యువజన నాయకుడు భూపతి ఉపేందర్‌గౌడ్, వల్లాల గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్లపెల్లి రవీందర్ కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఫిర్యాదు చేశారు. గురువారం శాలిగౌరారం వచ్చిన కలెక్టర్‌కు వారు గ్రామంలో అర్హులైన వారికి ఇళ్లు ఇవ్వలేదని, నిరుపేదలకు లబ్ధి చేకూరలేదని అన్నారు. గ్రామంలో లేని వారికి ఇళ్లు ఇచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని కోరారు. వారి వెంట నాయకులు జోలం గట్టయ్య, రాగి దావీద్, బొడ్డు మల్లేష్ ఉన్నారు.

చిన్నారి వైద్యానికి ఆర్థికసాయం

నార్కట్‌పల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఓ చిన్నారి అత్యవసర వైద్యం కోసం ఆపద్బాంధవ్ ఫౌండేషన్ ఆపన్న హస్తం అందించింది. హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ ద్వారా సేకరించిన రూ.41,100లను బాధిత చిన్నారి తండ్రికి అందజేసింది. సంస్థాన్‌నారాయణపురం మండలం వాయిళ్లపల్లి జనగాం గ్రామానికి చెందిన అశోక్, అనూష దంపతులకు 7నెలలకే పాప జన్మించింది. చిన్నారి బరువు తక్కువగా ఉంది. ఐసీయూలో ఉంచి వైద్య చికిత్స అందించాలని, ఇందుకు సుమారు రూ.3లక్షల వరకు ఖర్చవుతుందని డాక్టర్లు తెలిపారు. అశోక్ తన దగ్గరున్న కొంత డబ్బుతో వైద్య చికిత్స చేయిస్తున్నాడు. ఇంకా కావాల్సిన డబ్బుల కోసం ఆపన్నహస్తం కోసం ఆపద్బాంధవ్ ఫౌండేషన్‌ను అర్థించాడు. స్పందించిన సంస్థ అధ్యక్షుడు పంజాల శశికుమార్ పిలుపు మేరకు హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యుల ద్వారా సేకరించిన రూ. 41,100లను అశోక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేష న్ సభ్యులు పంజాల శశికుమార్, పొట్టపంగ గణేశ్, దూదిమెట్ల సాయికుమార్, వినయ్, ఉపేందర్, రాజు, గణేష్, అఖిల్, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

నల్లగొండ టౌన్, నకిరేకల్, చిట్యాలరూరల్, మర్రిగూడ, జూలై 24(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని విజయపథంలో నడిపించే విధంగా భగవంతుడు వారికి ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలిగించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ పాలనలో సస్యశ్యామలంగా మారిన రాష్ట్రాన్ని నేడు కాంగ్రెస్ పాలకులు అధోగతి పాలు చేస్తున్నారని విమర్శించారు. మళ్లీ కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్యగౌడ్, నాయకులు చీర పంకజ్‌యాదవ్, రేగట్టె మల్లికార్జున రెడ్డి, మాలే శరణ్యారెడ్డి, నిరంజన్ వలి, మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీ నివాస్, భువనగిరి దేవేందర్, పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, అయితగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి, వంగాల సహదేవ రెడ్డి, దోటి శ్రీనివాస్, బక్క పిచ్చయ్య, కరీం పాషా, నార బోయినబిక్షం, మైనం శ్రీనివాస్, కొండూరు సత్యనారాయణ పాల్గొన్నారు.

●నకిరేకల్‌లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందమందికి పైగా బీఆర్ఎస్ కార్యకర్తలు రక్తదానం చేశారు. కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, తెలంగాణ ఉద్యమ కారుడు డాక్టర్ చెరుకు సుధాకర్, ఏఎంసీ మాజీచైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ ధనలక్ష్మీనగేష్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ ఆ ధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మెయిన్ సెంటర్‌లో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు గాదె శివ, నోముల శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

● చిట్యాల మండలం గుండ్రాంపల్లిలో ఆపార్టీ నాయకులు బత్తుల నర్సింహ, రాచకొండ కిష్టయ్య కేకును కట్ చేసి పంపిణీ చేశారు.

● మర్రిగూడలో బీఆర్ఎస్ మండల నాయకుడు తోటకూరి శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, నాయకులు రామకృష్ణ, బాలనరసింహ పాల్గొన్నారు.



కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి

స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలి

మర్రిగూడ, మునుగోడు, చిట్యాలరూరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి గ్రామాల్లో కాషాయజెండా ఎగరవేయాలని పార్టీ మండల ప్రభారీలు కోమటి వీరేశం, దర్శనం వేణుకుమార్, నూకల వెంకటనారాయణరెడ్డి అన్నారు. మర్రిగూడ, మునుగోడు, చిట్యాల మండలంలో నిర్వహించిన కార్యక్రమాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరుపేదల సంక్షేమం కోసం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ ప్రజలకు వివరించాలని అన్నారు.

● మర్రిగూడ మండల అధ్యక్షుడు రాజేంద్రనాయక్ అధ్యక్షతన నిర్వహించిన స మావేశంలో నాయకులు యాస అమరేందర్‌రెడ్డి, పిట్టల శ్రీనివాస్, పందుల రాములు, వేనెపల్లి శ్రీనివాసరావు, గ్యార గోపాల్, యాదగిరి, చంద్రకళ, సైదులు, భాస్కర్‌నాయక్, శంకర్, నరసింహచారి, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● మునుగోడులో పార్టీ అధ్యక్షుడు పసెంబళ్ల జానయ్యయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణుకుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర నాయకుడు భవనం మధుసూదన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నరేందర్‌గౌడ్, నాయకులు బండారు యాదయ్య, కర్నాటి లింగయ్య, అక్కెనపల్లి సతీష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల: వెలిమినేడు సమావేశంలో మాట్లాడుతున్న కోమటి వీరేశం

● చిట్యాల మండలం వెలిమినేడులో నిర్వహించిన సమావేశంలో నూకల వెంకటనారాయణరెడ్డి మాట్లాడారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు పీక వెంకన్న, ఎన్నికల కన్వీనర్ షైల నర్సింహ, పొట్లపల్లి నర్సింహ, గరిషె నరేష్, పున్న విష్ణు, అంశల అనీల్, లింగస్వామి, వెంకన్న, కోటేష్, లక్ష్మయ్య, వాసుదేవ్, అంజన్‌కుమార్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను నాటి వాటిని సంరక్షించాలి



మొక్కలు నాటుతున్న ఎంఈవో బిట్టు శ్రీనివాస్

మర్రిగూడ, జూ లై 24(ఆంధ్రజ్యోతి): మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఎంఈవో బిట్టు శ్రీనివాస్ అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో జడ్పీ హైస్కూల్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. మొక్కలు నాటడం వల్ల వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాసుబ్, ఏఈవో విజయ్, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం కళా శ్రీనివాస్, ముద్దం నరసింహ, రఘు పాండు, దశరథ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

మర్రిగూడ: విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని సరంపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ జెల్లాకుల సైదులు అన్నారు. మండలంలోని సరంపేట గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు గురువారం ఆయన రూ. 14 వేల విలువైన క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం శంకర్‌గౌడ్ మాట్లాడుతూ సేవా దృక్పథంతో అందజేసిన క్రీడా సామగ్రిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారగోని యాదయ్య, నాయకులు ఆంబోతు భాస్కర్ నాయక్, చాపల సైదులు, అశోక్, జెల్లాకు యాదయ్య, జెల్లాకుల రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థినులకు బెడ్‌షీట్లు అందజేస్తున్న గోనారెడ్డి

నల్లగొండటౌన్, జూలై 24(ఆంధ్రజ్యోతి): దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ సీఈవో ఎంవీ గోనారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ బాలికల ఏ, బీ కళాశాల హాస్టళ్లకు గురువారం ఆయన 300 బెడ్ షీట్లను అందజేసి మాట్లాడారు. విద్యార్థుల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి సానుకూల వాతావరణాన్ని సృష్టించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో హాస్టళ్లు, విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు, ప్రాథమిక సౌకర్యాల కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీకే ఎరువులను విక్రయించాలి

చండూరురూరల్, జులై 24(ఆంధ్రజ్యోతి): ఎరువులను రైతులకు ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి చంద్రిక అన్నారు. మండల పరిధిలోని పుల్లెంల, బంగారిగడ్డ గ్రామాలలోని ఎరువుల దుకాణాల్లో గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాల్లో స్టాక్‌బోర్డ్, స్టాక్ రిజిస్టర్లు, ఈ పాస్ యంత్రాల, గోదాంములను తనిఖీ చేశారు. షాపు యజమానులు రైతులకు విక్రయించిన ఎరువులకు సంబంధించి బిల్లులను ఇవ్వాలని సూచించారు. దుకాణాల్లో స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. అదే విధంగా ఎరువులకు సంబంధించిన సమస్యలకు టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ 18004251442 నంబరుకు ఫిర్యాదు చేయవచ్చని ఆమె రైతులకు సూచించారు. ఆమె వెంట ఏఈవోలు ఉన్నారు.



రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఏవో చంద్రిక

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నార్కట్‌పల్లి, తిప్పర్తి, మునుగోడు, కనగల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నర్రా శేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం మూడు దశల్లో పోరాటం చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా మొదటి దశ పోరాటం నిర్ణయం మేరకు తహసీల్దార్ ద్వారా ముఖ్యమంత్రికి వినతిపత్రాలను పంపే కార్యక్రమాన్ని నిర్వహించారు.

● నార్కట్‌పల్లిలో కార్యక్రమంలో కమిటీ జిల్లా నాయకుడు నర్రా శేఖర్‌రెడ్డి, టి.వెంకటేశ్వర్లు, అరుణ, రవీందర్‌రె డ్డి, ఆదినారాయణ, నరేష్, ధర్మయ్య, వెంకటేశ్వర్లు, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● తిప్పర్తిలో టీఎస్‌యూటీఎఫ్ సంఘం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి నలపరాజు వెంకన్న, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండీ ఖరుద్దన్, ఆదిమల్ల శ్రీనివాస్, వెంకట్‌రావు, వీరాచారి, విద్యాసాగర్, సైదయ్యలు పాల్గొన్నారు.

● మునుగోడులో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు కె. రత్నయ్య, గేర నర్సింహ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

● కనగల్‌లో తహసీల్దార్‌కు ఉపాధ్యాయ సంఘాల స్టీరింగ్ కమిటీ నాయకులు వినతిపత్రం అందజేసారు. స్టీరింగ్ కమిటీ మండల ఇన్‌చార్జి ఎండీ. సైదుద్దీన్‌అహ్మద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదర్కొంటున్న సమస్యలను పరిష్కరించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం అంజయ్య, రవీందర్, సురేష్ తదితరులు న్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

నకిరేకల్, జూలై 24,(ఆంధ్రజ్యోతి): యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ అన్నారు. డ్రగ్స్, గంజాయిని నిర్మూలించాలని డిమాండ్ చేస్తూ గురువారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నకిరేకల్ నుంచి మిర్యాలగూడెం వరకు సైకిల్‌యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయిని వెంటనే నిర్మూలించాలని మాదక ద్రవ్యాలు, మద్యపానంతో యువత చెడు వ్యసనాల బారిన పడుతూ జీవితాలను ఆగం చేసుకుంటున్నారన్నారు. గతంలో ఎప్పుడులేని విధంగా యువత డ్రగ్స్‌కు అలవాటు పడి సామాజిక బాధ్యతలు మరిచిపోయి అనేక అగాయిత్యాలకు పాల్పడుతూ తమ ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. పాలక ప్రభుత్వాలు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించకపోవడంతో నిరుద్యోగ యువత డ్రగ్స్, గంజాయి, మద్యం మత్తుకు బానిసలవుతున్నారన్నారు. నకిరేకల్‌లో ప్రారంభమైన సైకిల్‌యాత్ర మునుగోడు, దేవరకొండ, నాగార్జునసాగర్, నల్లగొండ, మిర్యాలగూడకు చేరుకుని ఆగస్టు 2వ తేదీన ముగుస్తుందన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు రావుల రాజు, రవినాయక్, పుల్లెంల స్పీకర్, పతాని శ్రీను, మహేష్, సుధాకర్, మహేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్‌లో సైకిల్‌యాత్ర ప్రారంభిస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

పింఛన్లు పెంచి ఇవ్వాలి : నరేష్‌మాదిగ



కట్టంగూరులో మాట్లాడుతున్న గోవింద్ నరేష్ మాదిగ

కట్టంగూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల హామీలో భా గంగా ప్రభుత్వం చేయూత పింఛన్లను పెంచి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. కట్టంగూరు మండల కేంద్రంలోని గురువారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ చేయూత పింఛన్‌దారుల సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నికల హామీ మేరకు దివ్యాంగులకు రూ.6వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, బీడీ కార్మికులు, అన్ని రకాల చేయూత పింఛన్లను రూ.4వేలు పెంచాలని కోరారు. చేయూత పింఛన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 13న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో మహాగర్జనను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఆగస్టు 1వ తేదీన మిర్యాలగూడలో నిర్వహించే చేయూత పింఛన్‌దారుల జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం మాదిగ, మండల ఇన్‌చార్జి వంగూరి ప్రసాద్, మండల అధ్యక్షుడు మేడి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు మైనం దేవేందర్, నాయకులు పిల్లి రవి, ప్రవీణ్, నకిరేకంటి వెంకటరత్నం, గాదె రాజు, జెల్లా వెంకటేశ్వర్లు, ఇంద్రకంటి నగేష్, వెంకన్న, యుగేందర్, రవి, వెంకట్ పాల్గొన్నారు.

తొలి బోనాల జాతరను విజయవంతం చేయాలి

నార్కట్‌పల్లి, తిప్పర్తి, మునుగోడు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): తొలి బోనాల జాతరను విజయవంతం చేయాలని జాతర వైస్ చైర్మన్ రాధారపు బిక్షపతి కోరారు. శ్రావణ మాసం కుమ్మరుల తొలి బోనాల జాతరకు సంబంధించిన కరపత్రాన్ని నార్కట్‌పల్లిలో కుమ్మర సంఘం భవనం వద్ద గురువారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కనగల్ మండలం దర్వేశిపురం వద్ద ఈ నెల 27వ తేదీన నిర్వహించే ఈ జాతరను కుమ్మరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతర సలహాదారుడు నిమ్మనగోటి లింగయ్య, నాయకులు నిమ్మనగోటి వెంకన్న, మాసంపల్లి సైదులు, రాధారపు అంజయ్య, రాధారపు యాదగిరి, నర్సింహ, బండారు సత్యనారాయణ, శివశంకర్, సురేందర్, నానంచర్ల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

● తిప్పర్తిలో కుమ్మరుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం జాతర పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నల్లగొండ నియోజకవర్గ కన్వీనర్ కోటి శ్యామ్ ప్రసాద్, తిప్పర్తి మండల కో కన్వీనర్ వాడాల శంకర్, నాయకులు వాడాల జానయ్య, సిరసవాడ సత్యనారాయణ, రామకృష్ణ, శ్రీకాంత్, ధర్మేందర్, జాని, ప్రసాద్ పాల్గొన్నారు.

● మునుగోడులో నిర్వహించిన కార్యక్రమంలో ఏడుకొండల వెంకటేశం, కుమ్మర శాలివాహన సంఘం నాయకులు సిలువేరు సత్తయ్య, దొమ్మాటి నర్సింహ, యాసరాణి శ్రీను, సత్యనారాయణ, దొమ్మాటి లింగస్వామి, నాగేష్, రాజు, అంజయ్య, స్వామి, లింగస్వామి పాల్గొన్నారు.



నార్కట్‌పల్లిలో కరపత్రం ఆవిష్కరిస్తున్న కుమ్మర సంఘం నేతలు

సొసైటీ యూరియా పక్కదారి

(5వ పేజీ తరువాయి)

రకం యూరియాగా పేర్కొనగా, ఇంకో బిల్లులో మూడు రకాల కంపెనీలకు చెందిన యూరియాగా పేర్కొన్నారు. ఒక బిల్లులో ఈ నెల 21వ తేదీన మిర్యాలగూడకు చెందిన ప్రముఖ ఆథరైజ్డ్ ఏజెన్సీ నుంచి సాయంత్రం 7.24గంటలకు ఇన్‌వాయిస్ నెంబర్ 830 ద్వారా, లారీ నెంబర్ ఏపీ 24 డబ్ల్యూ 3249 ద్వారా పెర్కకొండారంలోని సదరు దుకాణానికి ఎన్‌ఎఫ్ఎల్ జీఆర్ నీమ్ యూరియా 183బస్తాలు, క్రిబ్‌కో జీఆర్ నీమ్ యూరియా 150 బస్తాలు, క్రిబ్‌కో పీఆర్ నీమ్ యూరియా 111 బస్తాలు కలిపి మొత్తం 444 బస్తాల యూరియా పంపినట్లు ఉంది. అదే ఇన్‌వాయిస్ నెంబర్, అదే సమయం, అదే రోజు, అదే లారీ నెంబర్‌తో తనిఖీల సమయంలో వాట్సప్‌లో తెప్పించి చూపించిన ఇన్‌వాయిస్‌లో సీఐఎల్ జీఆర్ నీమ్ యూరియా 444 బస్తాలు వచ్చినట్లు రాశారు. ఒక తప్పును కప్పిపుచ్చుకునే క్రమంలో డీలర్, ఆథరైజ్డ్ ఏజెన్సీ కలిసి మరో తప్పు చేసిన విషయం తేలింది. అంతేగాక సదరు డీలర్ దుకాణంలో ఎరువుల విక్రయాలు, కొనుగోలు రికార్డులేవీ సక్రమంగా లేని విషయం సైతం తనిఖీల్లో అధికారులు గుర్తించారు. తనిఖీల్లో పట్టుబడ్డ అదనపు యూరియాను వేరే సొసైటీకి చెందినదిగా ఆధారాలు లభించలేదని అధికారులు తెలిపారు. ఇన్‌వాయిస్ ఎర్రర్ రావడంతో సదరు ఆథరైజ్డ్ ఏజెన్సీ నుంచి ఒరిజినల్ ఇన్‌వాయిస్ తెప్పించి పరిశీలించామని, ఎర్రర్ సరిచేసి పంపిన ఇన్‌వాయిస్‌ను పరిశీలించిన తర్వాత చిన్న పొరపాట్లు ఉన్నట్లు గుర్తించి స్టాప్ సేల్ రాశామని అధికారులు చెబుతున్నారు. సొసైటీకి సంబంధించిన ఎరువులు విక్రయించినట్లు ఆధారాలు లభించలేదని పేర్కొంటున్నారు.

విక్రయాల్లో తప్పులు తేలితే చర్యలు

పెర్కకొండారం ఫర్టిలైజర్ దుకాణంలో ఏడీఏ, ఇద్దరు ఏవోలు, ఇతర సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో గుర్తించిన తప్పులపై నోటీసులు జారీ చేశాం. పీవోఎస్‌లో లేకుండా 28 బస్తాలు అదనంగా ఉన్నట్టు తేలింది. సింగిల్ విండోకు సంబంధించిన ఎరువులు ఇక్కడ విక్రయించినట్టు తేలలేదు. రెండు రకాల ఇన్‌వాయిస్‌పై విచారణ నిర్వహించాం. ఇన్‌వాయిస్ రైజ్ చేసినప్పుడు ఎర్రర్ రావడం వల్లే ఒరిజినల్ ఇన్‌వాయిస్ మళ్లీ రాసినట్లు పేర్కొన్నారు. ఎరువుల మూమెంట్‌పై జాతీయస్థాయిలో ఐఎఫ్ఎంఎస్ పోర్టల్ ద్వారా పర్యవేక్షణ ఉంటుంది. రవాణాలో పొరపాట్లకు వీలుండదు. జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా ఎరువులను బ్లాక్ చేయడానికి ప్రయత్నించినా, లేక సొసైటీలకు కేటాయించిన ఎరువులను బ్లాక్‌లో విక్రయించినా, అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుం టాం. లైసెన్స్‌లు రద్దు చేస్తాం. క్రిమినల్ కేసులు సైతం నమోదు చేస్తాం.

- పి.శ్రవణ్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	576.00 (271.6270)	1,21,400	6,283
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.10 (3.96)	1,427.12	428.62
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	154.493 (19.6650)	నిల్	4,00

చికెన్ ధరలు	లైవ్ : రూ.120	డ్రెస్ : రూ.190	స్కిన్‌లెస్ : రూ.210

సొసైటీ యూరియా పక్కదారి



ఆంధ్రజ్యోతి పరిశీలన


- డీలర్ ద్వారా విక్రయం!
- తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఇన్‌వాయిస్ మార్పిడి
- ఇన్‌వాయిస్ ఎర్రర్‌గా పేర్కొని స్టాక్‌కు అనుకూలంగా నమోదు
- అక్రమమని తేలినా నామమాత్రపు చర్యలతో సరిపుచ్చిన అధికారులు
- స్టాప్‌సేల్ రాసి చేతులు దులుపుకున్న వైనంపై విమర్శలు

నల్లగొండ, జూలై 24 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): వరినాట్ల సీజన్ మొదలవడంతో యూరియా బ్లాక్‌మార్కెట్ దందా జిల్లాలో ప్రారంభమైంది. సహకార సంఘాలకు కేటాయించే యూరియాను దొడ్డిదారిలో డీలర్ల ద్వారా విక్రయించి సొమ్ముచేసుకుంటున్న దందా కొనసాగుతోంది. అక్రమ తరలింపు, బ్లాక్‌మార్కెట్‌పై ఫిర్యాదులు వస్తే తనిఖీల్లో బయటపడకుండా ఆథరైజ్డ్ ఏజెన్సీల నుంచి నకిలీ బిల్లులు ఇస్తూ బ్లాక్‌మార్కెట్‌కు బాహాటంగా సహకరిస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. నకిరేకల్ మండలంలోని ఓ సహకార సంఘానికి చెందిన యూరియాను సమీపంలోని శాలిగౌరారం మండలం పెర్కకొండారంలోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో అక్రమంగా విక్రయిస్తున్నారనే సమాచారంతో అధికారులు తనిఖీలు నిర్వహించారు. అక్కడ నకిలీ బిల్లులు, యూరియా బ్లాక్ మార్కెట్ వ్యవహారం బట్టబయలైంది. వ్యవసాయాధికారుల తనిఖీల్లో స్పష్టంగా తప్పులు కనిపించినా కేవలం స్టాప్ సేల్ రాసి చేతులు దులుపుకోవడం విమర్శలకు తావిస్తోంది.

● పక్కదారి పట్టించిన తీరిదీ

శాలిగౌరారం మండలం పెర్కకొండారంలోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో నకిరేకల్ మండలంలోని ఓ సహకార సంఘానికి కేటాయించిన యూరియాను విక్రయిస్తున్నారు. ఈ సమాచారం అందగానే నకిరేకల్ ఏడీఏ, రెండు మండలాల వ్యవసాయాధికారులు, సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి మంగళవారం సదరు దుకాణాన్ని తనిఖీ చేశారు. తనిఖీల సమయంలో దుకాణంలో ఎలాంటి రికార్డుల్లో లేని 80 బస్తాలకుపైగా యూరియాను అధికారులు గుర్తించారు. ఈ రకం యూరియా నకిరేకల్ మండలంలోని సొసైటీకి కేటాయించినట్టు సదరు ఏవో గుర్తించారు. ఈ యూరియా ఎక్కడిదని, వివరాలివ్వాలని కోరగా, సదరు దుకాణ నిర్వాహకుడు తాను రైతునని, 30 ఎకరాల వ్యవసాయం ఉందని, తన సొంత వ్యవసాయానికి ఈ యూరియా తెచ్చుకున్నానని బుకాయించాడు. రైతుకు సంబంధించిన యూరియా రైతు ఇంట్లో ఉండాలే తప్ప, ఫర్టిలైజర్ దుకాణంలో ఉండడడం చట్టవిరుద్ధమని అధికారులు పేర్కొన్నారు. అదే సమయంలో దుకాణంలోని స్టాకు వివరాలేవీ పీవోఎస్ (పాయింట్ ఆఫ్ సేల్) మిషన్‌లో కూడా నమోదు కాలేదని, అంతేకాకుండా స్టాక్ రిజిస్టర్లు, సేల్ బుక్స్ ఏవీ సక్రమంగా లేని విషయాన్ని అధికారులు గుర్తించారు. తనిఖీల్లో పట్టుబడ్డ 80 బస్తాల యూరియాను ఆథరైజ్డ్ డీలర్ నుంచే కొనుగోలు చేసినట్లు చూపించే క్రమంలో సదరు డీలర్ మిర్యాలగూడకు చెందిన ఓ ప్రముఖ ఏజెన్సీకి చెందిన మరో బిల్లును అప్పటికప్పుడు సృష్టించి అధికారులకు చూపించడం ద్వారా మరో తప్పు చేశాడు. ఒకే తేదీన, ఒకే సమయాన, ఒకే నెంబర్ ఉన్న లారీ ద్వారా, ఒకే బిల్లు ద్వారా వచ్చిన యూరియాను, ఒక బిల్లులో ఒక

మిగతా 8వ పేజీలో...



నిండు కుండను తలపిస్తున్న మూసీ జలాశయం

నిండు కుండలా మూసీ

● నేడు గేట్ల ఎత్తివేత ● డిండి రిజర్వాయర్‌కు స్వల్పంగా వరద ● సాగర్ ఆయకట్టులో నాట్లు షురూ

నల్లగొండ కలెక్టరేట్, కేతేపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మూసీ ప్రాజెక్టు నిండు కుండలా మారింది. పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువలో ఉంది. 645అడుగుల(4.46టీఎంసీ) పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం ఉన్న ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 643.50అడుగులు(4టీఎంసీ)గా ఉంది. ఇన్‌ఫ్లో 1,427క్యూసెక్కులుగా ఉండగా, శుక్రవారం ఉదయం ప్రాజెక్టు రెండు క్రస్ట్ గేట్లనుఎత్తి 1,260క్యూసెక్కుల నీటిని దిగువ విడుదల చేయనున్నట్టు ప్రాజెక్ట్ అధికారులు గురువారం ప్రకటించారు.

7

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మూసీ నదికి ఎగువనుంచి భారీగా వరద వస్తున్నందున శుక్రవారం ఉదయం 8గంటలకు ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదలచేస్తాం. మూసీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మూసీ ప్రాజెక్టుకు ప్రస్తుతం 1,427 క్యూసెక్కుల వరద వస్తోంది. రిజర్వాయర్ నీటిమట్టం 643 అడుగులకు పైగా చేరింది. దీంతో వచ్చిన వరదను వచ్చినట్టు దిగువకు విడుదల చేయాలని నిర్ణయించాం. ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు 1,260 క్యూసెక్కుల మేర నీటిని విడుదల చేస్తాం. ప్రాజెక్టు దిగువన మూసీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. నదివైపు ఎవ్వరూ వెళ్లకూడదు.

● ఇలా త్రిపాఠి, కలెక్టర్



జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అత్యవసరమైతేనే బయటికి రావాలి. వర్షంలో వాహనాలు జారిపడే ప్రమాదం ఉన్నందున పరిమిత వేగంతో నడపాలి. వర్షం సమయంలో చెట్లు, శిథిల భవనాల కింద ఉండవద్దు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఉధృతంగా ప్రవహించే వాగులు, కాల్వలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్లవద్దు. నది, వాగుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దు. వృద్ధులను ఒంటరిగా బయటికి పంపవద్దు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి సమాచారం ఇవ్వాలి.

● శరత్‌చంద్ర పవార్, ఎస్పీ

సమస్యల కొండ తరిగేదెలా?



- అర్ధరాత్రి వరకు కార్యాలయాల్లో పనిచేసినా కొలిక్కిరాని సమస్యలు
- గడువు సమీపిస్తున్న కొద్దీ అధికారుల గుండెల్లో గుబులు
- మరోవైపు పైఅధికారుల సమీక్షలు, కాన్ఫరెన్స్‌లతో సతమతం
- 'భూభారతి' గడువు పెంచాలంటున్న క్షేత్రస్థాయి అధికారులు

6

ధరణి ద్వారా ఏర్పడ్డ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం అమలులో భాగంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి సమస్యలపై దరఖాస్తులు తీసుకున్నారు. వచ్చిన దరఖాస్తులను 30 రోజుల్లో పరిష్కరించాలని ప్రభుత్వం నూతన చట్టంలో నిబంధన విధించింది. ఇది క్షేత్రస్థాయి అధికారులకు, సిబ్బందికి కత్తిమీద సాములా మారింది. ఉదయం 8 నుంచి రాత్రి 10గంటల వరకు తహసీల్దార్లు, ఆర్‌ఐలు, ఆపరేటర్‌లు ఫైళ్లతో కుస్తీ పడుతున్నా, సమస్యలగుట్ట తరగడం లేదని వారు వాపోతున్నారు. మరో వైపు సమీక్షా సమావేశాలు, టెలీకాన్ఫరెన్స్‌లు, ముంచుకొస్తున్న గడువుతో అధికారులు సతమతమవుతున్నారు.

● ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



శాలిగౌరారం కేజీబీవీలో విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

శాలిగౌరారం, జూలై 24 (ఆంధ్రజ్యోతి): విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. గురువారం శాలిగౌరారం మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఆమె తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేసి ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలు నిర్వహించాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండల కేంద్రంలోని ఓ ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేసి గోదాంలో ఉన్న స్టాక్‌ను, విక్రయాలను రిజిష్టర్లను, బిల్లులను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇళ్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, వనమహోత్సవం తదితర కార్యక్రమాలను సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా 70శాతంలోపు గ్రౌండింగ్ ఉన్న చోట వేగవంతం చేసి మూడు రోజుల్లో పురోగతి సాధించాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో విద్యుత్ మరమ్మతు పనులకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసి తరగతి గదులను పరిశీలించారు. మరుగుదొడ్ల మరమ్మతులకు అంచనాలు పంపించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలించారు. ఆమె వెంట ఆర్డీవో అశోక్‌రెడ్డి, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, జేడీఏ శ్రవణ్‌కుమార్, తహసీల్దార్ జహీరుద్దీన్, ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఏవో సౌమ్యశృతి, కేజీబీవీ ఎస్‌వో నాగమణి ఉన్నారు.

ఆగస్టు 15 నాటికి మొక్కలు నాటాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్

ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్

నల్లగొండ (కలెక్టరేట్), జూలై 24 (ఆంధ్రజ్యోతి): వనమహోత్సవంలో భాగంగా ఆగస్టు 15 నాటికి ప్రభుత్వ శాఖలకు నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. వనమహోత్సవంలో భాగంగా గుంతలు తవ్వి మొక్కలు నాటడాన్ని ఆగస్టు 15 లోపు పూర్తిచేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరం చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ల సహకారంతో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. సమావేశంలో హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, డీఆర్డీవో శేఖర్‌రెడ్డి, డీపీవో వెంకయ్య, జడ్పీ డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

పశుపోషకులకు అవగాహన కల్పించాలి

జిల్లా పశువైద్యాధికారి రమేష్



రికార్డులను తనిఖీచేస్తున్న పశువైద్యాధికారి రమేష్

మాడ్గులపల్లి, జూలై 24(ఆంధ్రజ్యోతి): పశువులకు సోకే వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా పశువైద్యాధికారి రమేష్ అన్నారు. గురువారం మండలంలోని పాములపాడు, మాడ్గులపల్లి పశువైద్యశాలలను ఆయన తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, ఆస్పత్రికి వచ్చే రైతులతో మర్యాదగా ప్రవర్తించి మందులు పంపిణీ చేయాలని సూచించారు. ప్రభుత్వం నుంచి వచ్చే మందులను ఇప్పటివరకు ఎంత మంది పశుపోషకులకు పంపిణీ చేశారనే విషయాన్ని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సీజన్‌లో పశువులకు ఎక్కువగా వ్యాధులు సోకే అవకాశం ఉందని, పశుపోషకులు వైద్యుల సలహాలు పాటించాలన్నారు. ఆయన వెంట పశువైద్యులు వినయ్‌కుమార్, విక్రమ్, శ్రీలత, నవీన్, మహబూబ్‌అలీ, జయమ్మ, తదితరులు ఉన్నారు.

భూనిర్వాసితులు సహకరించాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస్

చింతపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ప్రాజెక్టు నిర్మాణాల్లో భూములు కోల్పోయిన వారందరూ పనులకు సహకరించాలని అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని వర్కాల, పోలేపల్లిరాంనగర్ గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భూ సమస్యల పరిస్కారం కోసం భూభారతి పోర్టల్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. గ్రామాల్లోని రైతులు భూ సమస్యల కోసం తహసీల్దార్ కార్యాయాల్లో వివరాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు పరిహారం అందించేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ద్వారా రైతులకు పరిహారం అందించేందుకు కార్యాచరణ తయారు చేశామన్నారు. నిర్వాసితులు అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. ఆయన వెంట ఆర్డీవో రమణారెడ్డి, తహసీల్దార్ రమాకాంత్‌శర్మ, ఆర్‌ఐ సునిత, తదితరులు ఉన్నారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

జేడీఏ శ్రవణ్‌కుమార్



స్టాక్ రిజిస్టర్లను పరిశీలిస్తున్న జేడీఏ శ్రవణ్‌కుమార్

కట్టంగూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జేడీఏ పి.శ్రవణ్‌కుమార్ హెచ్చరించారు. గురువారం కట్టంగూరులోని ఎరువుల దుకాణాన్ని ఆయన తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్, బిల్ పుస్తకాలను పరిశీలించారు. యూరియా నిల్వ, పీవోఎస్ మిషన్ ఆన్‌లైన్ వివరాలను పరిశీలించారు. ఎరువుల విక్రయాలను పీవోఎస్ ద్వారా చేపట్టాలని, ఎమ్మార్పీకి మించి అధిక ధరకు విక్రయించవద్దన్నారు. దుకాణంలో స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఏవో గిరిప్రసాద్ ఉన్నారు.

గ్రంథాలయ పీరియడ్‌ను కేటాయించాలి



స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో భిక్షపతి

డీఈవో భిక్షపతి

చిట్యాల, జూలై 24 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు తప్పక గ్రంథాలయ పీరియడ్‌ను కేటాయించాలని డీఈవో బొల్లారం భిక్షపతి ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం చిట్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రంథాలయ పీరియడ్‌లో విద్యార్థులు అక్షర, ధ్వనిని గుర్తించడంతోపాటు ధారాళంగా చదవగలిగే సామర్థ్యాలను పెంచాలన్నారు. నాస్-2024 సర్వే ప్రకారం మూడో తరగతి చదివే విద్యార్థులకు కనీస సామర్థ్యాలు తక్కువ స్థాయిలో ఉన్నాయని, రాష్ట్రంలో నల్లగొండ జిల్లా ఆరో స్థానంలో ఉందన్నారు. ఈ విద్యాసంవత్సరంలోనైనా ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించి విద్యార్థులు ధారాళంగా చదవగలిగే సామర్థ్యాలను పెంచాలన్నారు. ఎఫ్ఎల్ఎన్ రాష్ట్ర పరిశీలకుడు శ్రీధరాచార్యులు మాట్లాడుతూ, ఉపాధ్యాయులంతా తప్పనిసరిగా పాఠ్యపుస్తకం, పీరియడ్ ప్లాన్, వర్క్ బుక్‌ను అనుసంధానం చేసుకుని బోధనాభ్యాసన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రంథాలయ పీరియడ్‌పై ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించారు. వారి వెంట ఎంఈవో సైదానాయక్, ప్రధానోపాధ్యాయురాలు మాధవి, వెంకట్‌రెడ్డి, ఆర్పీలు అశోక్‌రెడ్డి, అంజయ్య, తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



పీహెచ్‌సీలో స్టాక్ రిజిష్టర్‌ను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో శ్రీనివాస్

డీఎంహెచ్‌వో శ్రీనివాస్

చిట్యాలరూరల్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఆస్పత్రిలో మందుల గది, ల్యాబ్‌ను, ఓపీ, ప్రసూతి విభాగాన్ని పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనారోగ్య సమస్యలతో వచ్చే రోగులతో మర్యాదగా మెలగాలన్నారు. ఆస్పత్రిలో కాన్పుల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకునేలా పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నీరు నిల్వ ఉంటే దోమలు చేరే అవకాశాలు ఉంటాయన్నారు. ఆయన వెంట వైద్యాధికారి డాక్టర్ ఉబ్బు నర్సింహ, సిబ్బంది ఉన్నారు.

సేంద్రియ ఎరువుల వినియోగంపై అవగాహన నేడు

నిడమనూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువుల వినియోగంపై స్థానిక రైతు వేదికలో శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏఈవో దండెం విజయచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. డీఏవో శ్రావణ్‌కుమార్, ఏడీఏ సరిత కంపెనీ మేనేజర్ రామారావు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. రైతులు తరలివచ్చి సదస్సులో పాల్గొని సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు.

బత్తాయి మొక్కల పంపిణీ

కొండమల్లేపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : షెడ్యూల్డ్ ఉప కులాల రైతులకు బత్తాయి మొక్కల పంపిణీలో భాగంగా కొండమల్లేపల్లి ఉద్యాన పరిశోధన స్థానంలో గురువారం పలువురు రైతులకు ఒక్కొక్కరికీ 25 మొక్కల చొప్పున పంపిణీ చేసినట్లు సీనియర్ శాస్త్రవేత్త రాజాగౌడ్ తెలిపారు. సుమారు రూ.2.50లక్షల విలువైన బత్తాయి మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు

చిగురిస్తున్న ఆశలు

- వర్షాలతో పత్తి చేనుకు జీవం
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు


కొండమల్లేపల్లిలో సాగు చేసిన పత్తి

(ఆంధ్రజ్యోతి-కొండమల్లేపల్లి)

ఈ సీజన్ ఆరంభంలో కురిసిన కొద్ది వర్షాలకు పత్తి రైతులు సాగు పనులు ప్రా రంభించారు. అనంతరం వరుణుడు ముఖం చాటేయడంతో పత్తి చేను ఎదుగుదల నిలిచిపోవడంతో పాటు వాడు పట్టే దశకు చేరుకుంది. అయితే ప్రస్తుతం కురుస్తున్న వానాలతో పత్తి రైతులు ఆశలు చిగురిస్తున్నాయి. మండలవ్యాప్తంగా ఈ ఏడాది దాదాపు 10,521 ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేశారు. పత్తి పంట ప్రస్తుతం దాదాపుగా అడుగు ఎత్తు వరకు పెరిగింది. నెల రోజులుగా వర్షాలు లేక ఎదుగుదల నిలిచిన పత్తికి నాలుగు రో జులుగా కురుస్తున్న వర్షాలు జీవం పోశాయి. దీంతో రైతులు రెండో విడుతలుగా ఎరువులు వేయాల్సిన రైతులు మొదటి విడత ఎరువులు వేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. ఆలస్యంగానైనా వర్షాలు కురుస్తుండడంతో దిగుబడి కూడా ఆశించిన స్థాయిలో వచ్చే అవకాశం ఉందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ఎరువులు వేస్తా

పత్తి విత్తనాలు వేసినప్పటి నుంచి వర్షాలు లేకపోవడంతో డ్రిప్ సాయంతో నీళ్లు పెట్టాం. నెల రోజు లుగా సరైనా వర్షాలు లేకపోవడంతో పత్తిపై ఆశలు వదులుకున్నాం. అప్పుల ఊబిలోకి వెళ్లినట్లు అనుకున్నాం. తాజాగా కురుస్తున్న వర్షాలు పత్తి చేనుకు ఎరువులు వేస్తా. కురిసిన వర్షాలకు చేను ఏపుగా పెరిగింది. -చి.రమేష్, రైతు, కొండమల్లేపల్లి

రోడ్డుకు మరమ్మతు చేపట్టరూ..


దేవరకొండ 17వ వార్డులో బురదమయంగా మారిన రోడ్డు

దేవరకొండ పట్టణంలోని 17వ వార్డు సంజయ్ కాలనీకి వెళ్లే రోడ్డు ఇటీవల కురుస్తున్న వర్షాలకు అధ్వానంగాతయారైంది. గుంతలమయమై రోడ్డుపైనే బురద చేరింది. దీంతో కాలనీకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. మునిసిపల్ అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతు చేపట్టాలని అదే కాలనీకి చెందిన అంకూరి శివ అధికారులను కోరుతున్నారు.

(ఆంధ్రజ్యోతి-దేవరకొండ)

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

డిండి, జూలై 24 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వీరవల్లి రాధాకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్‌తోపాటు కొత్తగా ప్రవేశపెట్టిన మ్యాన్యిఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమిషన్, ఇండస్ట్రీయల్ రోబొటిక్స్ అండ్ డిజిటల్ మ్యానిఫ్యాక్చరింగ్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్(మెకానికల్), ఆర్టిసన్ యూసింగ్ అడ్వాన్స్ టూల్స్, అడ్వాన్స్‌డ్ సీఎన్‌సీ మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికిల్ ట్రేడ్‌లో రెండోవిడత సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులై 14 ఏళ్ల వయస్సుపైబడినవారు ప్రవేశానికి ఈనెల 31లోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ఫారానికి 10వ తరగతి విద్యార్హతల పత్రం, నాలుగు నుంచి 10వ తరగతి వరకు బొనోఫైడ్స్, కుల ధ్రువీకరణపత్రాలు జత చేయాలని కోరారు. ఇంతకుముందే దరఖాస్తులు చేసుకున్నవారు మరోసారి ఆప్షన్ ఇచ్చుకోవాలని సూచించారు.

స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

దామరచర్ల, జూలై 24(ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటేలా కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కనపర్తి సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అత్యధిక స్థానాలు గెలుపొందేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కష్టపడే కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు.కార్యక్రమంలో అశోక్‌రెడ్డి, డి.రమేషనాయక్, జానకీరాంరెడ్డి, ఈద సైదారావు, విజయ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, రాజేష్, ప్రభురావు, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్లు, బదిలీల షెడ్యూలు విడుదల చేయాలి

నిడమనూరు, జూలై 24 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి నెలాఖరులోగా ప్రక్రియ పూర్తి చేయాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు కొమరాజు సైదులు, ప్రధానకార్యదర్శి లింగంపల్లి అంజయ్య డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ యూపీఎస్‌సీ ఆధ్వర్యంలో చేపట్టనున్న మూడుదశల ఆందోళనల్లో భాగంగా గురువారం తహసీల్దార్ జంగాల కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 23న హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఝాన్సీ, యాదగిరిరెడ్డి, ఎండీ అలీ, గాలి సైదులు, అశోక్, జబ్బార్, సైదులు, ఏడుకొండలు, రవికుమార్, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

మిల్లర్స్ సభ్యులు సమష్టిగా ఉండాలి


విలేకరులతో మాట్లాడుతున్న నాగరాజు

చింతపల్లి, జూలై 24 (ఆంధ్రజ్యోతి) : మిల్లర్స్ సభ్యులందరూ సమష్టిగా ఉండాలని కాంక్రిట్ మిల్లర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాకిటి నాగరాజు అన్నారు. గురువారం మండలంలోని గొడకొండ్ల(వీటీనగర్) కనకదుర్గా మిల్లర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భవనకార్మికులు లేబర్‌కార్డు పొందడానికి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. సబ్సిడి కింద ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సకాలంలో అందించి కార్మికుల సంక్షేమానికి పాటుపడాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బీసం గోపాల్, కార్యవర్గ సభ్యుడు పరుశురాం, అశోక్, గణేష్, వీ.టి.నగర్ అధ్యక్షుడు విరమల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మద్దెల రాజు, ప్రధాన కార్యదర్శి లగ్గోని జంగయ్య, ఎట్టయ్య, గిరి, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండలో ముసురుతో కూడిన వర్షం

దేవరకొండ, జూలై 24(ఆంధ్రజ్యోతి): దేవరకొండ పట్టణంతో పాటు మండలంలో ముసురుతో కూడిన వర్షం కురిసింది. గురువారం మధ్యాహ్నం నుంచి కురిసిన వర్షానికి పట్టణంలోని 17వ వార్డు, సంజయ్‌కాలనీ, ముత్యాలమ్మవీధి, గాంధీనగర్ కాలనీల రోడ్లు జలమయమయ్యాయి. రోడ్లు బురదమయం కావడంతో ఇబ్బందులుపడుతున్నామని, సీసీరోడ్లు నిర్మించి సమస్యలు పరిష్కరించాలని 17వ వార్డు కాలనీవాసులు మునిసిపల్ అధికారులను కోరారు. వర్షం పత్తి పంటకు మేలు చేస్తుందని రైతులు తెలిపారు.

గ్రీవెన్స్‌డేను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ, జూలై 24(ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారుల గ్రీవెన్స్‌డేను సద్వినియోగం చేసుకోవాలని భారతీయ కిసాన్‌సంఘ్ మండల అధ్యక్షుడు కొణతం లింగారెడ్డి కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 25న డివిజన్ కార్యాలయంలో ఎన్‌కేకే ఇండిపెండెంట్ నెంబర్, కన్స్యూమర్స్ రెడ్రా సెల్ ఫోరం ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు గ్రీవెన్స్‌డే నిర్వహిస్తామన్నారు. ఫోరం సభ్యులు రామాంజనాయక్, సీజీఎం ఫైనాన్స్ మెంబర్ వెంకట్ హాజరవుతారని తెలిపారు. డీడీలు చెల్లించి ట్రాన్స్‌ఫార్మర్లు, సామాగ్రి రాని వారు, పొలాల్లో కరెంటు తీగలు కిందకు వేలాడే ప్రాంతాల్లోని రైతులు, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేయకపోయినా, ఇళ్లకు సంబంధించి విద్యుత్ సమస్యల ఉన్నా, ఇంటిపై నుంచి విద్యుత్ తీగలు ఉన్నటువంటి తదితర సమస్యల పరిష్కారానికి రాతపూర్వక ఫిర్యాదులు చేసి పరిష్కారం పొందాలన్నారు. గ్రీవెన్స్‌డేకు హాజరయ్యే రైతులు, వాణిజ్య, గృహ, ఇతర విద్యుత్ వినియోగదారులు ఆధార్‌కార్డ్, కరెంట్ బిల్లుల రశీదు తీసుకురావాలన్నారు.

బీసీ రిజర్వేషన్ల అమలుకు చర్యలు తీసుకోవాలి


బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి వినతిపత్రం అందజేస్తున్న మహేష్‌గౌడ్

మిర్యాలగూడ టౌన్, జూలై 24(ఆంధ్రజ్యోతి): బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నారప రాజు రాంచందర్‌రావుకు వినతిపత్రం అందజేసినట్లు బీసీ విద్యార్థి సంఘ జిల్లా అధ్యక్షుడు మహేష్‌గౌడ్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలుచేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం ఆహ్వానించదగిన పరిణామమన్నారు. ఇదే విషయమై సీఎం రేవంత్‌రెడ్డి డిల్లీ పర్యటనకు వెళ్లారని, ఈ తరుణంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా కేంద్ర ప్రభుత్వానికి అవసరమైన సూచనలు చేయాలని కోరామన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

మాడ్గులపల్లి, జూలై 24(ఆంధ్రజ్యోతి):ఇందుగుల గ్రామానికి చెందిన కాజ సురేష్, సౌమ్య దంపతుల కుమారుడు శ్రేయన్ జన్మదినం సందర్భంగా గురువారం జడ్పీహైస్కూల్, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేసి కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో మామిడి సైదులు, నాగయ్య, సుభాష్, విష్ణు, ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, భిక్షం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ నాగలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను సరిచూసుకోవాలి : ఆర్డీవో


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో రమణారెడ్డి

దేవరకొండ, జూలై 24(ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితాను సరిచూసుకోవాలని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి సూచించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో గురువారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 326 పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1,200 ఓటర్లు నిండిన పోలింగ్ స్టేషన్‌లు 42 ఉన్నాయన్నారు. నూతనంగా 14 పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కొత్త ఓటరు నమోదు కోసం 18 ఏళ్లు నిండిన సమయానికి రెండు, మూడు నెలలు తక్కువ వ్యవధి ఉన్న ఓటర్లను ఫారమ్ 6 దర ఖాస్తు చేసుకోవచ్చునని కోరారు. బూత్‌లెవల్ ఏజెంట్లను నియమించినట్లు తెలిపారు. ఓటరు జాబితాలో తప్పులను సరిచూసుకోవాలన్నారు.సమావేశంలో దేవరకొండ తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ముబీన్, నాయకులు యూనుస్, శీను పాల్గొన్నారు.

ఏజెన్సీలను ప్రైవేట్ పరం చేయవద్దు : ఏఐటీయూసీ


వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

మిర్యాలగూడ, జూలై 24(ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన ఏజెన్సీలను ప్రైవేటుపరం చేయాలని యోచించడం సరికాదని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సయీద్ అన్నారు. గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సబ్‌కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు వ్యక్తులకు బాధ్యత, జవాబుదారితనం ఉండదని విద్యార్థులకు మెనూ పాటించడంలో, నాణ్యమైన భోజనం వడ్డించడంలో నిర్లక్ష్యం వహిస్తారని ఆరోపించారు. కోడిగుడ్లు, వంటగ్యాస్, సరుకులు ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు రాజేశ్వరీ, జిల్లా నాయకురాలు జేరిపోతుల విజయలక్ష్మి, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దీరావత్ లింగా నాయక్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వలపట్ల వెంకన్న, ఆదిలక్ష్మి, ఎల్లమ్మ, రాణికుమారి, కృష్ణవేణి, కనకమ్మ, సుమతి తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో విజిలెన్స్ దాడులు

● 264 బస్తాల యూరియా సీజ్

హాలియా, జూలై 24(ఆంధ్రజ్యోతి): అనుముల మండలం చల్మారెడ్డిగూడెంలోని పల్లవి ఆగ్రో ట్రేడర్స్‌కు చెందిన ఎరువుల దుకాణంలో గురువారం విజిలెన్స్, మండల వ్యవసాయాధికారుల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎలాంటి బిల్లులు లేకుండా 264 బస్తాల యూరియా, కాలం చెల్లిన పురుగు మందులను గుర్తించి సీజ్ చేశారు. అదే విధంగా సదరు డీలర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విజిలెన్స్ సీఐ ఎస్.కె. గౌస్, మండల ఏవో మునికృష్ణయ్య, విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ నర్సింహారెడ్డి, వెంకన్న, రవీ తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారం అందజేయాలి

హాలియా, జూలై24(ఆంధ్రజ్యోతి): చిన్నారులకు సకాలంలో పౌష్టికాహారం అందజేయాలని డీడబ్ల్యూవో కేవీ కృష్ణవేణి సూచించారు. గురువారం కొత్తపల్లి రైతు వేదికలో అనుముల ప్రాజెక్టు అంగన్‌వాడీ సమావేశంలో మాట్లాడారు. శిశు మరణాలు జరగకుండా తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. కిషోర బాలికలకు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఐదేళ్లలోపు పిల్ల బరువులు, ఎత్తులు తీసి ఆన్‌లైన్ చేయాలన్నారు. కార్యక్రమంలో సీడీపీవో ఉదయశ్రీ, ఏసీడీపీవో సువర్ణ, డీసీ సతీష్, బీసీ పవన్, సూపర్‌వైజర్లు రమాదేవి, సరిత, సైదాబేగం, వెంకాయమ్మ, ఫరీదా పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

అడవిదేవులపల్లి, జూలై 24(ఆంధ్రజ్యోతి): మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మండల ప్రత్యేకాధికారి టి.వెంకటేశ్వర్లు అన్నారు. వన మహోత్సవంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవ కోటికి మొక్కలే జీవనాధారమని, చెట్లను ఇష్టానుసారంగా నరికివేయడంతో సకాలంలో వర్షాలు కురవడం లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మాతంగి రమేష్, ఎంపీవో మోసినొద్దిన్, ఏవో అర్చన, ఎంఈవో వరలక్ష్మి, ఈసీ రాధా, టీఏ వినోద్ పాల్గొన్నారు.

సొసైటీ యూరియా పక్కదారి

(5వ పేజీ తరువాయి)

రకం యూరియాగా పేర్కొనగా, ఇంకో బిల్లులో మూడు రకాల కంపెనీలకు చెందిన యూరియాగా పేర్కొన్నారు. ఒక బిల్లులో ఈ నెల 21వ తేదీన మిర్యాలగూడకు చెందిన ప్రముఖ ఆథరైజ్డ్ ఏజెన్సీ నుంచి సాయంత్రం 7.24గంటలకు ఇన్‌వాయిస్ నెంబర్ 830 ద్వారా, లారీ నెంబర్ ఏపీ 24 డబ్ల్యూ 3249 ద్వారా పెర్కకొండారంలోని సదరు దుకాణానికి ఎన్ఎఫ్ఎల్ జీఆర్ నీమ్ యూరియా 183బస్తాలు, క్రిబ్‌కో జీఆర్ నీమ్ యూరియా 150 బస్తాలు, క్రిబ్‌కో పీఆర్ నీమ్ యూరియా 111 బస్తాలు కలిపి మొత్తం 444 బస్తాల యూరియా పంపినట్లు ఉంది. అదే ఇన్‌వాయిస్ నెంబర్, అదే సమయం, అదే రోజు, అదే లారీ నెంబర్‌తో తనిఖీల సమయంలో వాట్సప్‌లో తెప్పించి చూపించిన ఇన్‌వాయిస్‌లో సీఐఎల్ జీఆర్ నీమ్ యూరియా 444 బస్తాలు వచ్చినట్లు రాశారు. ఒక తప్పును కప్పిపుచ్చుకునే క్రమంలో డీలర్, ఆథరైజ్డ్ ఏజెన్సీ కలిసి మరో తప్పు చేసిన విషయం తేలింది. అంతేగాక సదరు డీలర్ దుకాణంలో ఎరువుల విక్రయాలు, కొనుగోలు రికార్డులేవీ సక్రమంగా లేని విషయం సైతం తనిఖీల్లో అధికారులు గుర్తించారు. తనిఖీల్లో పట్టుబడ్డ అదనపు యూరియాను వేరే సొసైటీకి చెందినదిగా ఆధారాలు లభించలేదని అధికారులు తెలిపారు. ఇన్‌వాయిస్ ఎర్రర్ రావడంతో సదరు ఆథరైజ్డ్ ఏజెన్సీ నుంచి ఒరిజినల్ ఇన్‌వాయిస్ తెప్పించి పరిశీలించామని, ఎర్రర్ సరిచేసి పంపిన ఇన్‌వాయిస్‌ను పరిశీలించిన తర్వాత చిన్న పొరపాట్లు ఉన్నట్లు గుర్తించి స్టాప్ సేల్ రాశామని అధికారులు చెబుతున్నారు. సొసైటీకి సంబంధించిన ఎరువులు విక్రయించినట్టు ఆధారాలు లభించలేదని పేర్కొంటున్నారు.

విక్రయాల్లో తప్పులు తేలితే చర్యలు

పెర్కకొండారం ఫర్టిలైజర్ దుకాణంలో ఏడీఏ, ఇద్దరు ఏవోలు, ఇతర సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో గుర్తించిన తప్పులపై నోటీసులు జారీ చేశాం. పీవోఎస్‌లో లేకుండా 28 బస్తాలు అదనంగా ఉన్నట్టు తేలింది. సింగిల్ విండోకు సంబంధించిన ఎరువులు ఇక్కడ విక్రయించినట్టు తేలలేదు. రెండు రకాల ఇన్‌వాయిస్‌పై విచారణ నిర్వహించాం. ఇన్‌వాయిస్ రైజ్ చేసినప్పుడు ఎర్రర్ రావడం వల్లే ఒరిజినల్ ఇనవాయిస్ మళ్లీ రాసినట్లు పేర్కొన్నారు. ఎరువుల మూమెంట్‌పై జాతీయస్థాయిలో ఐఎఫ్ఎంఎస్ పోర్టల్ ద్వారా పర్యవేక్షణ ఉంటుంది. రవాణాలో పొరపాట్లకు వీలుండదు. జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా ఎరువులను బ్లాక్ చేయడానికి ప్రయత్నించినా, లేక సొసైటీలకు కేటాయించిన ఎరువులను బ్లాక్‌లో విక్రయించినా, అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటాం. లైసెన్స్‌లు రద్దు చేస్తాం. క్రిమినల్ కేసులు సైతం నమోదు చేస్తాం.

పి.శ్రవణ్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి


అడవిదేవులపల్లిలో ఎరువుల స్టాక్‌ను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి వెంకటేశం

ఎమ్మార్పీకే ఎరువులను విక్రయించాలి

అడవిదేవులపల్లి, జూలై 24(ఆంధ్రజ్యోతి): ఎరువుల దుకాణదారులు రైతులకు ఎరువులను ఎమ్మార్పీ ధరకే విక్రయించాలని మండల ప్రత్యేకాధికారి టి.వెంకటేశం అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని పలు ఎరువులు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీచేసి రికార్డులను, ఎరువుల స్టాక్‌ను పరిశీలించి మాట్లాడారు. ఎరువులను ఎమ్మార్పీ ధరకే ఈపాస్ మిషన్ ద్వారా విక్రయించాలని, బ్లాక్ మార్కెట్‌కు తరలించినా, పరిశ్రమలకు విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధైర్యపడవద్దన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, ఏవో జి.సరిత, ఎంపీవో మోసిన్‌బిన్‌అహ్మద్ పాల్గొన్నారు.

కుల నిర్మూలనతోనే గుర్రం జాషువాకు నివాళి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సతీష్‌చంద్ర

నాగార్జునసాగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): కుల నిర్మూలనే కవి గుర్రం జాషువాకు నివాళి అని ప్రముఖ విద్యావేత్త కస్తూరిప్రభాకర్ అన్నారు. గురువారం సాగర్ హిల్‌కాలనీలోని దాసి సుదర్శన్ చిత్ర కళా నిలయంలో నిర్వహించిన గుర్రం జాషువ వర్ధంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతాబ్ధకాలం క్రితమే గుర్రం జాషువా తన రచనలతో ప్రజలకు మేల్కోలిపారన్నారు. మట్టిమనిషి పాండు రంగారావు మాట్లాడుతూ విద్యార్థులు మహానుభావుల బాటలో నడవాలన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే మహానుభావుల గురించి తెలుసుకుని తాము కూడా అలా ఎదగాలనే ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనభర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దివంగత దాసి సుదర్శన్ భార్య స్వతంత్రమ్మ, జూనియర్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ సతీష్‌చంద్ర, ట్రస్టు అధ్యక్షుడు మోహన్‌రాజు, స్వతంత్రరావు, కిరణ్మయి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక చైతన్యం నింపిన జాషువా

హాలియా: తన రచనల ద్వారా సామాజిక చైతన్యం నింపిన మహనీయుడు జాషువా అని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మందా సైదులురావుగౌతమ్ అన్నారు. మండలం నాయుడుపాలెం గ్రామంలో గురువారం జాషువా 24వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సామాజిక దురాచారాల నిర్మూలనకు, సామాజిక చైతన్యానికి జాషువా రచనలు ప్రజలకు వారధిగా నిలిచాయన్నారు. కార్యక్రమంలో జాతీయ కబడ్డీ క్రీడాకారులు యడవల్లి రాంబాబు, సీఆర్‌పీ పగిడిమర్రి శ్రీనివాస్, యడవల్లి దేవిక, దుబ్బ వెంకన్న, నాగార్జున, పరుశ్‌రామ్, నాగార్జునచారి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు


దేవరకొండలో కేక్ తినిపిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్

(ఆంధ్రజ్యోతి-న్యూస్ నెట్‌వర్క్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ జన్మదిన వేడుకలను స్థానిక మానసిక వికలాంగుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. గురువారం మాజీ కౌన్సిలర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమ్మె ల్యే తిప్పన విజయసింహారెడ్డి బర్త్‌డే కేక్‌ను కట్‌చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దుర్గంపూడి నారాయణరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎండీ.యూసూఫ్, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, వీరకోటిరెడ్డి, పెద్దిశ్రీనివాసగౌడ్, ఇలియాస్, మాజీద్,షనాజ్‌బేగం, కోదాటి రమ, పిన్నబోయిన శ్రీనివాస్‌ఎండి.షోయబ్, దినేష్, తిరందాసు విష్ణు తదితరులు పాల్గొన్నారు. హాలియా, దేవరకొండ, నిడమనూరు, డిండి, చింతపల్లి, చందంపేట, పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రాల్లో నిర్వహించారు.

బస్సు సౌకర్యం కల్పించడంపై హర్షం

మాడ్గులపల్లి, జూలై 24(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ నుంచి తోపుచర్ల వయా బొమ్మకల్, పాములపాడు నుంచి సూర్యాపేట వరకు ఆర్టీసీ అధికారులు బస్సు ఏర్పాటు చేయడం పట్ల బొమ్మకల్ గ్రామస్థులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తమ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో సూర్యాపేటకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడేవారమని అన్నారు. సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వివరించగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే బస్సు సౌకర్యం కల్పించడంతో తమ గ్రామాల ప్రజలకు ఇక్కట్లు తప్పాయని హర్షం వ్యక్తం చేశారు.

సినిమా గైడ్ : మిర్యాలగూడ: శ్రీనివాస : జూనియర్/ వెంకటేశ్వర: హరిహర వీరమల్లు / రాఘవ: హరిహర వీరమల్లు / విక్రోస్: హరిహర వీరమల్లు (3 స్క్రీన్లలో) దేవరకొండ : మనోజ్ : మైబెబీ మైత్రి వెంకటేశ్వర : హరిహర వీరమల్లు